

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక


## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 424 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శనివారం 17 మే 2025 | వెల : 4/-



## 'ట్రైలర్ మాత్రమే చూశారు.. పాక్ తీరు మారకపోతే పూర్తి సినిమా చూపిస్తాం

- పాకిస్తాన్‌పై భారత్ విజయానికి ఎయిర్‌బేస్ సాక్ష్యం
- పహల్గాం దాడి, ఆ తర్వాత ఆపరేషన్ సిందూర్‌ను ప్రపంచమంతా చూసింది
- పాకిస్తాన్‌లో ఉగ్రశిబిరాలను ధ్వంసం చేశాం
- బోర్డర్ దాటకుండానే పాక్ ఉగ్ర శిబిరాలను నాశనం చేశాం

## సత్తా చాటిన ఆకాశ్

- భారత్‌పై పాక్ ప్రయోగించిన డ్రోనులు, క్షిపణలతోపాటు మైక్రో యూఏవీలను సైతం ఈ క్షిపణి అడ్డుకొంది
- వాతావరణం, భూభాగంతోపాటు రాడార్ నుంచి డేటాను సంగ్రహించి అప్పటికప్పుడు స్వయంగా నిర్ణయం తీసుకుని ఈ దాడులను ఈ క్షిపణులు తిప్పికొట్టాయి

# డేటా సెంటర్ల హబ్‌గా హైదరాబాద్

- హైదరాబాద్‌లో డేటా సిటీ ఏర్పాటు చేయబోతున్నాం
- విద్యుత్ శాఖపై సీఎం రేవంత్ సమీక్ష
- గత ఏడాదితో పోలిస్తే విద్యుత్ డిమాండ్ 9.8 శాతం పెరిగిందన్నారు.
- 'వచ్చే మూడేళ్లలో ప్రభుత్వం తీసుకువచ్చే ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల వల్ల విద్యుత్ డిమాండ్ పెరుగుతుంది
- వచ్చే మూడేళ్ల విద్యుత్ అవసరాల కోసం ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి
- రాష్ట్రంలో నిర్మించే నీటిపారుదల ప్రాజెక్టుల విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలి



హైదరాబాద్

వచ్చే మూడేళ్లలో ప్రభుత్వం తీసుకువచ్చే ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల వల్ల విద్యుత్ డిమాండ్ పెరుగుతుందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. వచ్చే మూడేళ్ల విద్యుత్ అవసరాల కోసం ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈరోజు(శుక్రవారం) విద్యుత్ శాఖపై సీఎం రేవంత్ సమీక్ష నిర్వహించారు. దీనిలో భాగంగా ఈ ఏడాది అత్యధికంగా 17, 162 మెగా వాట్లకు విద్యుత్ డిమాండ్ చేరుకుందని సీఎం రేవంత్ కు అధికారులు వివరించారు. గత ఏడాదితో పోలిస్తే విద్యుత్ డిమాండ్ 9.8 శాతం పెరిగిందన్నారు. 2025- 26 లో 18,138 మెగావాట్లకు డిమాండ్ పెరుగుతుందని, 2034..35 నాటికి 31,808 మెగావాట్ల కు విద్యుత్ డిమాండ్ - మిగతా3లో



మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై

## దర్యాప్తు చేయించగలరా..


### సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాలు

కాంగ్రెస్ పార్టీ కమీషన్ సర్కార్ నడిపిస్తోంది

దురదృష్టవశాత్తూ ఇది బహిరంగంగా రహస్యంగానే ఉంది

హైదరాబాద్

మంత్రుల దగ్గర ఏ పని జరగాలన్నా.. ఏ ఫైల్ కదలాలన్నా డబ్బులు ఇవ్వాల్సిందేనని మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఎట్టకేలకు కొన్ని నిజాలు మాట్లాడినందుకు మంత్రి కొండా సురేఖకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కమీషన్ సర్కార్ నడిపిస్తోందని - మిగతా3లో



## కాళేశ్వరం కమిషన్ నిర్ణయం.. వారిని బహిరంగ విచారణకు పిలవొద్దు

- కేసీఆర్, హరీష్‌రావు, ఈటల రాజేందర్‌కు ఊరట
- లీగల్ సమస్యలు రాకూడదనే ఉద్దేశ్యంతో వారిని విచారణకు పిలవకూడదని నిర్ణయం

తుల్‌బుల్‌పై ఒమర్, మెహబూబా

## మాటల తూటాలు

- అత్యంత అవసరమైన, జీవనాధారమైన నీటిని ఆయుధంగా మార్చడం అవమానవీయం
- ఈ ప్రాజెక్టు పూర్తయితే నావిగేషన్ కోసం జీలం ఉపయోగించుకునేందుకు మార్గం సుగమం అవుతుంది
- దిగువన ఉన్న విద్యుత్ ప్రాజెక్టుల్లో విద్యుదుత్పత్తి మెరుగుపడుతుంది"

చివరి గింజ వరకు మద్దతు ధరపై

## ధాన్యం కొనుగోలు



- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- తడిచిన ధాన్యాన్ని రైతుల సంక్షేమం దృష్టిలో ఉంచుకొని కొనుగోలు చేయాలి
- హమాలీలు రవాణా వాహనాల కొరత లేకుండా పకడ్బందీ చర్యలు.
- ధాన్యం కొనుగోలు, రేషన్ కార్డుల జారీ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్



భారత్ వ్యూహాత్మక

## సత్తాను ఆపరేషన్ సిందూర్ చాటింది

- కేంద్ర హోంమంత్రి అమిత్‌షా
- దేశ వ్యూహాత్మక్మ వృద్ధి, నిర్వహణ సామర్థ్యాలకు 'ఆపరేషన్ సిందూర్' ఒక ఉదాహరణ
- ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ) ఆధ్వర్యంలో కొత్తగా ప్రారంభించిన మల్టీ ఏజెన్సీ సెంటర్ (ఎంఏసీ) పనిచేస్తుంది
- దేశవ్యాపంగా ఉన్న వివిధ భద్రతా సంస్థలు, నిఘా ఏజెన్సీల మధ్య సమచార మార్పిడి, సమన్వయానికి ఎంఏసీ కృషి చేస్తుంది

# సీఎంకు, డిప్యూటీ సీఎంకు మధ్య విబేధాలు



- రేవంత్ వ్యాఖ్యలపై మంత్రివర్గం అసంతృప్తి
- సీఎం వ్యాఖ్యలను ఎవరూ సమర్థించడం లేదు
- తెలంగాణ కేబినెట్ రెండుగా చీలిపోయింది
- బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి

హైదరాబాద్

రాష్ట్రం దివాలా తీసిందన్న సీఎం రేవంత్ వ్యాఖ్యలపై మంత్రి వర్గం అసంతృప్తిగా ఉందన్నారు బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి. శుక్రవారం మీడియాతో చిట్ చాట్ లో భాగంగా మాట్లాడుతూ.. ' సీఎం రేవంత్ కు, డిప్యూటీ సీఎంకు మధ్య విబేధాలు ఉన్నాయి. అందుకే సీఎం కామెంట్స్ ను మంత్రులు ఎవరూ సమర్థించలేదు. తెలంగాణ రాష్ట్ర కేబినెట్ రెండుగా చీలిపోయింది. రేవంత్ వ్యాఖ్యలతో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రాదని ఒరిజినల్ కాంగ్రెస్ మంత్రులు బాధపడుతున్నారు. మంత్రి వర్గ విస్తరణను సీఎం రేవంత్ అడ్డుకుంటున్నారు. కొత్తగా వచ్చేవారు సైతం వ్యతిరేకంగా ఉంటారని సీఎం రేవంత్ భావన. అందుకే గందరగోళ నివేదికలు హైకమాండ్ కి పంపి అడ్డుకుంటున్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తే ఎక్కడ బీసీలకు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాల్సి వస్తుందోనని జగన్నాటకం ఆడుతున్నారు. రేవంత్ లోపాలు, తప్పిదాలు అన్ని హైకమాండ్ దగ్గర ఉన్నాయి. లోకల్ బాడీ ఎన్నికలు జరిగితే సీఎంను మార్చాలని హైకమాండ్ ఎదురుచూస్తోంది' వ్యాఖ్యానించారు.

## రక్షణ రంగ బలోపేతంపై కేంద్రం ఫోకస్

- డిఫెన్స్‌కు బడ్జెట్‌లో మరో రూ.50వేల కోట్లు పెంపు..!
- డిఫెన్స్‌కు కేటాయించే బడ్జెట్‌ను మరింత పెంచాలని యోచిస్తున్నట్లు సమాచారం
- పార్లమెంట్ శీతాకాల సమావేశంలో రూ.50వేల కోట్లకు సంబంధించిన సప్లిమెంటరీ పద్దును కేంద్రం ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది



# తుల్‌బుల్‌పై ఒమర్, మెహబూబా మాటల తూటాలు




**శ్రీనగర్:** సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేసిన నేపథ్యంలో వులర్ సరస్సుపై గతంలో తలపెట్టిన 'తుల్‌బుల్' నేవిగేషన్ ప్రాజెక్టును పునరుద్ధరించే ఆలోచనలో ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ప్రభుత్వం ఉంది. అయితే, ఒమర్ అబ్దుల్లా అభిప్రాయంతో జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి, పీడీపీ చీఫ్ మెహబూబా ముఫ్తీ విభేదించారు. దీంతో శుక్రవారంనాడు ఈ ఇద్దరు నేతల మధ్య సోషల్ మీడియా 'ఎక్స్'లో మాటల యుద్ధం చోటుచేసుకుంది. అత్యంత అవసరమైన, జీవనాధారమైన నీటిని ఆయుధంగా మార్చడం అవమానవీయమని ఒమర్‌ను మెహబూబా ముఫ్తీ విమర్శించగా, సరిహద్దుకు అవతల ఉన్నవారి కోసం ఆలోచిస్తూ చీప్ పబ్లిసిటీకి ముఫ్తీ ప్రయత్నిస్తున్నారని ఒమర్ తప్పుపట్టారు. 'ఉత్తర కశ్మీర్‌లో ఉలర్ సరస్సు ఉంది. వీడియోలో చూస్తున్న సివిల్ వర్క్‌లు తుల్‌బుల్ నావిగేషన్ ప్రాజెక్టుకు సంబంధించినవి. ఈ పనులు 1980లో మొదలయ్యాయి. సింధూ జలాల ఒప్పందాన్ని ప్రస్తావిస్తూ పాకిస్థాన్ తెచ్చిన ఒత్తిడితో దానిని నిలిపివేశారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే నావిగేషన్ కోసం జీలంను ఉపయోగించుకునేందుకు మార్గం సుగమం అవుతుంది. దిగువన ఉన్న విద్యుత్ ప్రాజెక్టుల్లో విద్యుదుత్పత్తి మెరుగు పడుతుంది" అని ఒక ట్వీట్‌లో ఒమర్ తెలిపారు.

**బాధ్యతలేని డిమాండ్**

కాగా, ఒమర్ అబ్దుల్లా అభిప్రాయాన్ని మెహబూబా ముఫ్తీ తప్పుపట్టారు. "భారత్-పాక్ మధ్య ఉద్రిత్తల నేపథ్యంలో తుల్‌బుల్ నావిగేషన్ ప్రాజెక్టును పునరుద్ధరిస్తామంటూ సీఎం చెప్పడం దురదృష్టకరం. జమ్మూకశ్మీర్‌లో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయి తీవ్ర నష్టంతో కడగండ్ల పాలైన పరిస్థితిలో సీఎం వ్యాఖ్యలు ప్రమాదకరంగా, ఉగ్రికత్తలు రెచ్చగొట్టేలా ఉన్నాయి. అత్యంత అవసరమైన, జీవనాధారమైన నీటిని ఆయుధంగా మార్చడం అమానవీయం. ద్వైపాక్షిక అంశాలను అంతర్జాతీయంగా మార్చే ప్రమాదం కూడా ఉంది" అని ముఫ్తీ ట్వీట్ చేశారు.

**తిరిగి స్పందించిన ఒమర్**

పీడీపీ చీఫ్ ట్వీట్‌పై ఒమర్ తిరిగి స్పందించారు. "సింధూ జలాల ఒప్పందం (ఐడబ్ల్యూటీని)తో జమ్మూకశ్మీర్‌కు చారిత్రక ద్రోహం జరిగింది. ఇది జమ్మూకశ్మీర్ ప్రజల ప్రయోజనాలకు విరుద్ధం. ఈ ఒప్పందాన్ని నేను మొదట్నించీ వ్యతిరేకిస్తున్నాను. ఇక ముందు కూడా ఇదే వైఖరిని కొనసాగిస్తాం. అయితే, దీనిని ఒప్పుకునేందుకు మీరు (మెహబూబా) సిద్ధంగా లేరు, సరిహద్దుకు ఆవల ఉన్నవారి ప్రయోజనాల కోసం చౌకబారు పబ్లిసిటీ ప్రయత్నంలో ఉన్నారు. ఇది చాలా దురదృష్టకరం" అని ఒమర్ రీట్వీట్ చేశారు.

**కాలమే చెబుతుంది..**

మరోవైపు, ఒమర్ వ్యాఖ్యలపై మెహబూబా వెంటనే స్పందించారు. ఎవరిని ఎవరు బుజ్జగించే పని చేస్తున్నారో కాలమే చెబుతుందన్నారు. తాము అంకితభావంతో ఉన్నామని, ఇది నిరూపించుకోవడానికి ఉద్రిక్తతలు సృష్టించాల్సిన అవసరం ఎంతమాత్రం లేదని తెలిపారు.

# రక్షణ రంగ బలోపేతంపై కేంద్రం ఫోకస్



పాక్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో భారత రక్షణ శాఖను మరింత బలోపేతం చేయడంపై కేంద్రం ఫోకస్ పెట్టింది. ఈ నేపథ్యంలో కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. డిఫెన్స్‌కు కేటాయించే బడ్జెట్‌ను మరింత పెంచాలని యోచిస్తున్నట్లు సమాచారం. 'ఆపరేష్ సిందూర్' అనంతరం రక్షణ రంగానికి 2025-26 ఆర్థిక సంవత్సరంలో ప్రతిపాదించిన పద్దు కంటే రూ.50,000 కోట్ల మేర బడ్జెట్‌లో అదనపు కేటాయింపులు చేపట్టే యోచనలో కేంద్రం ఉన్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం పార్లమెంట్ శీతాకాల సమావేశంలో రూ.50వేల కోట్లకు సంబంధించిన సప్లిమెంటరీ పద్దును కేంద్రం ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది బడ్జెట్‌లో రక్షణశాఖ కేటాయింపులు రూ.6.81 లక్షల కోట్లుగా ఉన్నాయి. మొత్తం వార్షిక పద్దులో 13 శాతం రక్షణ రంగానికే కేటాయించారు. ఇది గత ఆర్థిక సంవత్సరం కంటే 9.53% ఎక్కువ. ఇప్పుడు అదనపు కేటాయింపులతో డిఫెన్స్‌కు కేటాయించిన నిధులు రూ.7 లక్షల కోట్లు దాటుతాయని సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంది. ఆపరేషన్ సిందూర్ తర్వాత రక్షణ బడ్జెట్‌లో సాంకేతిక పరిజ్ఞానం, మందుగుండు సామగ్రి కొనుగోలు, కొత్త ఆయుధాల ఖర్చులను దృష్టిలో ఉంచుకుని కేంద్రం ఈ మేరకు ఆలోచన చేసినట్లు తెలిసింది. కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గత 10 సంవత్సరాల్లో రక్షణ బడ్జెట్ దాదాపు మూడు రెట్లు పెరిగింది. 2014-15 బడ్జెట్‌లో రక్షణ రంగానికి రూ.2.29 లక్షల కోట్లు కేటాయించారు. అది ఈ ఏడాదికి రూ.6.81 లక్షల కోట్లకు చేరింది. తాజా నిర్ణయంతో రూ.7 లక్షల కోట్లు దాటే అవకాశం ఉంది. అయితే, తాజా పెంపుపై ప్రభుత్వం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనా వెలువడలేదు. ప్రభుత్వ వర్గాలను ఊటంకిస్తూ ప్రముఖ జాతీయ మీడియా ఇండియా టుడే నివేదించింది.

# సత్తా చాటిన ఆకాశ్



**న్యూఢిల్లీ :** పహల్గాం ఉగ్రదాడి కారణంగా భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి. అలాంటి వేళ.. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ ఆపరేషన్ సిందూర్ పేరుతో దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో దాదాపు 100 మందికిపైగా ఉగ్రవాదులు మరణించారు. అందుకు ప్రతిగా భారత్‌లోని సరిహద్దులుగా ఉన్న రాష్ట్రాలే లక్ష్యంగా పాక్ క్షిపణలు, డ్రోనులతో దాడులు నిర్వహించింది. ఈ దాడులను భారత సైన్యం తిప్పికొట్టింది. భారత్ అంబులపొదిలోని ఆకాశ్ క్షిపణి ద్వారానే ఇది సాధ్యమైందనే వాదన సర్వత్ర వినిపిస్తోంది. ఈ తరహా క్షిపణిని ఇప్పటి వరకు చూడలేదని శత్రు దేశమైన పాకిస్థాన్ సైతం ప్రకటించిందంటే.. ఆకాశ్ పవర్ ఏమిటో అర్థమవుతోంది. ఈ ఆకాశ్ క్షిపణి హైదరాబాద్‌లోని భారత్ డైనమిక్స్ లిమిటెడ్ సంస్థలో తయారయింది. ఈ ఆకాశ్ క్షిపణి తయారికి ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా శాస్త్రవేత్త డాక్టర్ ప్రహ్లాద రామారావు వ్యవహరించారు. ఆ ఆకాశ్ క్షిపణికి సంబంధించిన పలు కీలక అంశాలు.. మే 9, 10 తేదీల్లో.. అది రాత్రి వేళల్లో భారత్ మిలటరీ, పౌరులు నివసించే ప్రాంతాలే లక్ష్యంగా పాకిస్థాన్ క్షిపణులతో దాడులు చేసింది. ఈ దాడులను ఆకాశ్ క్షిపణులు తిప్పికొట్టాయి. భారత్‌పై పాక్ ప్రయోగించిన డ్రోనులు, క్షిపణలతోపాటు మైక్రో యూఏవీలను సైతం ఈ క్షిపణి అడ్డుకొంది. వాతావరణం, భూభాగంతోపాటు రాడార్ నుంచి డేటాను సంగ్రహించి అప్పటికప్పుడు స్వయంగా నిర్ణయం తీసుకుని ఈ దాడులను ఈ క్షిపణులు తిప్పికొట్టాయి. దీంతో క్షిపణుల పని తీరు చూసి.. పాకిస్థాన్ సైతం ఒకింత ఆశ్చర్యాన్ని ప్రకటించడం గమనార్హం. ఆకాశ్ అనేది ఆత్మ నిర్భర భారత్‌ను ప్రదర్శించే పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించారు. ఇక చైనా నుంచి పాకిస్థాన్ దిగుమతి చేసుకున్న హెచ్‌క్యూ 9, హెచ్‌క్యూ 16 క్షిపణులను భారత్‌కు చెందిన ఆకాశ్ క్షిపణిలు ధ్వంసం చేశాయి. ఆకాశ్ క్షిపణి వ్యవస్థ పూర్తిగా స్వయం ప్రతిపత్తి కలిగిన రక్షణ వ్యవస్థ. ఆ క్రమంలో శత్రు దేశాల ఎయిర్ క్రాఫ్ట్‌లు, డ్రోనులు, క్షిపణులను పసిగట్టడంలో ఆకాశ్‌కు ఆకాశే సాటి. రాడార్ సిస్టమ్స్, సెన్సార్లు, కమ్యూనికేషన్ టెక్నాలజీ తదితర అంశాలు ఈ క్షిపణులతో అనుసంధానించాయి. దీంతో రియల్ టైమ్ మల్టీ సెన్సార్డ్ డేటా ప్రాసెసింగ్‌తోపాటు దాడి తీవ్రతను అంచనా వేయగలదు. ఏ దిశ నుంచి దాడులు సంభవించినా.. వాటిని ఒకే సారి ఛేదించగలగడం ఈ ఆకాశ్ క్షిపణుల యొక్క ప్రత్యేకత.

## 70 ఏళ్ల వ్యక్తి కాలినడకతో కేదార్‌నాథ్‌కు..!




మనిషి సంకల్పం ముందు ఏదైనా చిన్నబోవాల్సిందే. అలాంటి ఉదంతాలు ఎన్నో కోకొల్లలుగా జరిగాయి. వాటన్నింటిని తలదన్నేలా అంతకు మించి..అనే అజేయమైన సాహసానికి తెరతీశాడు ఈ 70 ఏళ్ల వృద్ధుడు. అతడి చేసిన ఘనకార్యం ఏంటో తెలిస్తే.. ఇదేలా సాధ్యం అనే ఆశ్చర్యం కలగకమానదు. కర్ణాటకలోని కలబురగి (గుల్బర్గా) జిల్లాకు చెందిన 70 ఏళ్ల వృద్ధుడు ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్ ధామ్‌కు కాలినడకన వచ్చాడు. ఎన్నో వేల కిలోమీటర్లు నడిచి మరీ కేదార్‌నాథ్ స్వామిని దర్శించుకున్నారాయన. ఆ వృద్ధ భక్తుడు తన తోటి యాత్రికుల బృందంతో కలబురగి నుంచి ఈ యాత్ర చేసినట్లు తెలిపారు. తాము మార్చి 3న యాత్రని ప్రారంభించి మే 1న కేదార్‌నాథ్ పుణ్యక్షేత్రానికి చేరుకున్నామని అన్నారు. అంటే దాదాపు రెండు నెలల్లో వివిధ మైదానాలు, అడవులు, పర్వత మార్గాల గుండా సుమారు 2,200 కిలోమీటర్ల అసాధారణ యాత్రను చేశారు వారంతా. అంతేగాదు ఆ వృద్ధుడు ఇదంతా మన ఆధ్యాత్మికతకు ఉన్న శక్తి అని అంటున్నారాయన. దైవం ఆశీస్సులు ఉంటే ఎంత కఠినతరమైన ?ప్రయాణమైనే చిటికెలో సాధ్యమైపోతుందని ధీమాగా చెబుతున్నాడు ఆ వృద్ధుడు. అందుకు సంబంధించిన వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఈ వీడియో ఎంతో మంది నెటిజన్ల మనసును కదిలించింది. ధృడ సంకల్పం, అజేయమైన భక్తి..అనితరసాధ్యమైన ఓర్పుని అందిస్తాయనడానికి ఆ వృద్ధుడే ఉదహారణ అని ప్రశంసిస్తూ పోస్టులు పెట్టారు.

## ట్రైలర్ మాత్రమే చూశారు.. పాక్ తీరు మారకపోతే పూర్తి సినిమా చూపిస్తాం



**గాంధీనగర్:** ఆపరేషన్ సిందూర్ ముగియలేదు. ట్రైలర్ మాత్రమే చూశారు. పాక్ తీరు మార్చుకోకపోతే సినిమా చూపిస్తాం' అంటూ కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరికలు జారీ చేశారు. శుక్రవారం గుజరాత్‌లోని భుజ్ ఎయిర్ బేస్‌లో ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న ఎయిర్ వారియర్స్‌తో రాజ్‌నాథ్ భేటీ అయ్యారు. ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న ఎయిర్ వారియర్స్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. అనంతరం, ఆయన మీడియా మాట్లాడారు. పాకిస్తాన్‌పై భారత్ విజయానికి ఎయిర్‌బేస్ సాక్ష్యం.పహల్గాం దాడి, ఆ తర్వాత ఆపరేషన్ సిందూర్‌ను ప్రపంచమంతా చూసింది. పాకిస్తాన్‌లో ఉగ్రశిబిరాలను ధ్వంసం చేశాం. బ్రహ్మోస్ మిస్సైల్ పవరేంటో పాకిస్తాన్‌కు చూపించాం. బోర్డర్ దాటకుండానే పాక్ ఉగ్ర శిబిరాలను నాశనం చేశాం. పాకిస్తాన్ ముఖ్య ఉగ్ర కేంద్రాన్ని ధ్వంసం చేశాం. నయా భారత్ ఎంటో ప్రపంచానికి తెలిసింది. మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది మసూద్ అజహార్‌కు పాక్ రూ.14కోట్లు ఇచ్చింది. ప్రపంచానికి మన సత్తా ఏంటో కళ్లకు కట్టేలా చూపించాం. మన వాయిసేన అసమాన ప్రతిభ కనబర్చి ప్రత్యర్థులను వణికించింది. ఉగ్రవాదులకు పాకిస్తాన్ ఫండింగ్ చేస్తోంది. ఇది ఒక ట్రైలర్ మాత్రమే.. పాక్‌కు అసలు సినిమా ముందుంది' అంటూ రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించారు.

## భారత్ వ్యూహాత్మక సత్తాను ఆపరేషన్ సిందూర్ చాటింది



న్యూఢిల్లీ: జాతీయ భద్రత, ఇంటెలిజెన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పటిష్టతకు భారత ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. న్యూఢిల్లీలోని నార్త్ బ్లాక్‌లో కొత్త మల్టీ-ఏజెన్సీ సెంటర్‌ను శుక్రవారం నాడు అమిత్ షా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ వ్యూహాత్మక్మ వృద్ధి, నిర్వహణ సామర్థ్యాలకు 'ఆపరేషన్ సిందూర్' ఒక ఉదాహరణనని చెప్పారు. ఈ ఆపరేషన్ విజయవంతానికి ప్రధానమంత్రి మోదీ దృఢ సంకల్పం, కచ్చితమైన, సకాలంలో అందిన ఇంటెలిజెన్స్ సమాచారం, భారత సాయుధ బలగాల సత్తా కారణాలని ప్రశంసించారు. ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ) ఆధ్యర్యంలో కొత్తగా ప్రారంభించిన మల్టీ ఏజెన్సీ సెంటర్ (ఎంఏసీ) పనిచేస్తుంది. దేశవ్యాపంగా ఉన్న వివిధ భద్రతా సంస్థలు, నిఘా ఏజెన్సీల మధ్య సమచార మార్పిడి, సమన్వయానికి ఎంఏసీ కృషి చేస్తుంది. అంతర్గత, బహిర్గత ముప్పును అంచనా వేసి, ఆ ముప్పును నివారించేందుకు అవసరమైన రియల్ టైమ్ ఇంటెలిజెన్స్ షేరింగ్, సత్వర స్పందన మెకానిజం, ఇంటర్-ఏజెన్సీ సినర్జీ మెరుగుపరిచేందుకు ఈ వ్యవస్థ ఎంతో ఉపకరిస్తుందని అంచనా వేస్తున్నారు.

**'ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్'లో గాయపడిన వారి పరామర్శ..**

దీనికి ముందు, ఇటీవల ముగిసిన నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్.. 'ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్'లో గాయపడిన ఐదుగురు భద్రతా సిబ్బందిని అమిత్‌షా పరామర్శించారు. వారికి అందుతున్న చికిత్స, క్షేమ సమాచారాన్ని ఆయన అడిగి తెలుసుకున్నారు. న్యూఢిల్లీలోని ఎయిమ్స్ ట్రౌమా సెంటర్‌లో వీరు చికిత్స పొందుతున్నారు. ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దుల్లోని కరెగుట్ట హిల్స్‌లో బలగాలు ఈ ఆపరేషన్ నిర్వహించాయి. మావోయిస్టులపై జరిగిన ఈ అతిపెద్ద ఆపరేషన్ 21 రోజులపాటు సాగింది. పలువురు వాంటెడ్ కమాండర్స్‌తో సహా 31 మంది టాప్ నక్సలైట్లను ఈ ఆపరేషన్‌లో బలగాలు మట్టుబెట్టాయి. ఈ ఆపరేషన్‌లో అసిస్టెంట్ కమాండంట్ సాగర్ బొరాడే (204 కోబ్రా బెటాలియన్), హెడ్ కానిస్టేబుల్ మునీశ్ చంద్ శర్మ (203 కోబ్రా), కానిస్టేబుల్ ధను రామ్ (204 కోబ్రా), కానిస్టేబుల్ కృష్ణ కుమార్ గుర్జర్ (196 సీఆర్‌పీఎఫ్), కానిస్టేబుల్ సంతోశ్ మురమి (డిస్ట్రిక్ రిజర్వ్ గార్డ్, ఛత్తీస్‌గఢ్ పోలీస్) ఉన్నారు. దేశంలో నక్సల్స్ నిర్మూలనకు చేపట్టిన మిషన్‌లో 'ఆపరేషన్ బ్లాక్‌ఫారెస్ట్' సాధించిన విజయం చారిత్రకమని, ప్రధానమంత్రి మోదీ నేతృత్వంలో 2026 మార్చికల్లా దేశంలో నక్సల్స్ నిర్మూలనకు కేంద్రం కృతనిశ్చయంతో ఉందని కేంద్రమంత్రి అమిత్‌షా పునరుద్ఘాటించారు

## భారత ఆర్మీపై వివాదాస్పద వ్యాఖ్యలు.. ఈసారి డిప్యూటీ సీఎం

భోపాల్: కల్నల్ సోఫియా ఖురేషిపై మధ్యప్రదేశ్ మంత్రి విజయ్ షా ఇటీవల వివాదాస్పద వ్యాఖ్యలు చేసి చిక్కుల్లో పడ్డారు. తాజాగా ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జగదీష్ దేవ్డా ఇండియన్ ఆర్మీపై చేసిన వ్యాఖ్యలు సైతం రాజకీయ దుమారం రేపుతున్నాయి. "భారత ఆర్మీతో సహా యావద్దేశం నరేంద్ర మోదీ పాదాలకు మొక్కాలి" అని దేవ్డా అన్నారు. జబల్‌పూర్‌లో జరిగిన పౌర రక్షణ వలంటీర్ల శిక్షణా శిబిరంలో జగదీష్ దేవ్డా మాట్లాడుతూ, పహల్గాం ఉగ్రవాదులకు మోదీ దీటుగా జవాబిచ్చారని ప్రశంసించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మోదీ తీసుకున్న నిర్ణయానికి యావద్దేశంతో పాటు, మిలటరీ మొత్తం ఆయన పాదలకు మొక్కాలని అన్నారు. ముఖ్యంగా మోదీ సారథ్యంలో పాక్ ఉగ్రవాదులపై తీసుకున్న నిర్ణయాత్మక చర్యలను ఎంత పొడిగినా తక్కువేనని చెప్పారు. పహల్గాంలో ఉగ్రవాదులు అత్యంత కిరాతకంగా టూరిస్టులను వారి భార్యాపిల్లల కళ్లముందే మతం అడిగి మరీ కాల్చిచంపారని, ఇలాంటి కిరాతకులకు బదులిచ్చి తీరాల్సిందేనని అన్నారు. మిలిటెంట్లు, వారి మద్దతుదారులను మట్టుబెట్టేంత వరకూ దేశం విశ్రమించకూడదని చెప్పారు. దేవ్డా చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ వాద్రా విమర్శలు గుప్పించారు. ఉప ముఖ్యమంత్రి వ్యాఖ్యలు అత్యంత దురదృష్టకరమని, సిగ్గుచేటని మండిపడ్డారు. "మహిళా సైనికులపై మధ్యప్రదేశ్ మంత్రి ఒకరు మొదట అవమానకర వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు డిప్యూటీ సీఎం మన సాయుధ బలగాలను అవమానిస్తూ మాట్లాడారు. యావద్దేశం మన జవాన్ల సాహసాలను అభినందిస్తోంది. కానీ బీజేపీ నేతలు మాత్రం జవాన్ల సాహసాలను నిరంతరం కించపరుస్తూనే ఉన్నారు. ఇలాంటి మాటలు మాట్లాడిన నేతలను ఆ పార్టీ శిక్షించడానికి బదులు, వారికి కొమ్ము కాస్తోంది. ఇలాంటి వ్యాఖ్యలు ద్వారా దేశ ప్రజలకు, జవాన్లకు బీజేపీ ఎలాంటి సందేశం ఇవ్వాలనుకుంటోంది?" అని సోషల్ మీడియా పోస్ట్‌లో ప్రియాంక ప్రశ్నించారు.

# చివరి గింజ వరకు మద్దతు ధరపై దాన్యం కొనుగోలు

**రాజన్న సిరిసిల్ల :** యాసంగి సీజన్ లో తెలంగాణ రైతులు పండించిన వరి ధాన్యం చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని ధాన్యం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ లతో కలిసి ధాన్యం కొనుగోలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ రుద్రంగి జి.పి. కార్యాలయం నుంచి పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ. రైతులు పండించిన ప్రతి గింజ మద్దతు ధర పై కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, మన దగ్గర రికార్డ్ స్థాయిలో 57 లక్షల ఎకరాలలో వరి పంట సాగు జరిగిందని, ప్రభుత్వం దాదాపు 17 వేల కోట్ల ఖర్చు చేస్తూ 70 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు చేస్తుందని , వీటికి అదనంగా సన్న రకం ధాన్యానికి క్వింటాల్ 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ట్యాబ్ ఎంట్రీ పూర్తిచేసిన 48 గంటల్లో రైతులకు ఖాతాలో డబ్బు జమ అవుతుందని అన్నారు. భారీ స్థాయిలో కొనుగోలు జరుగుతున్నప్పటికీ మీడియా లో సరిగ్గా కవర్ కావడం లేదని అన్నారు. పత్రికలలో వచ్చే నెగటీవ్ వార్తల స్పందించాలని, తప్పుడు వార్తలను తీప్పికొట్టాలని సమస్యలు ఏవైనా ఉంటే పరిష్కరించాలని అన్నారు.

రాబోయే 15 రోజులలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీలు, రవాణా వాహనాల కొరత రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని మంత్రి కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు.

కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన గన్ని బ్యాగ్లు, టార్ఫాలిన్ కవర్లు అందుబాటులో పెట్టాలని అన్నారు. రైస్ మిల్లర్లతో కలెక్టర్, ఉన్నతాధికారులు చర్చించాలని, జిల్లాలలో అవసర మైతే ఇంటర్మీడియట్ గోదాములకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలని అన్నారు.అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. తడిచిన ధాన్యాన్ని



కూడా రైతు సంక్షేమం దృష్టిలో ఉంచుకొని కొనుగోలు చేయాలని మంత్రి జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు.రైతుల దగ్గర నుంచి మద్దతు ధర పై ధాన్యం కొనుగోలు చేయడం ప్రాధాన్యతగా అత్యవసర పరిస్థితుల్లో డిఫాల్ట్ రైస్ మిల్లర్లకు దానం కేటాయింపు చేయడానికి అనుమతులు కూడా కలెక్టర్లకు జారీ చేస్తున్నామని తెలిపారు. జనవరి 26, 2025 తరువాత మన రాష్ట్రంలో నూతనంగా 1,57, 467 రేషన్ కార్డులను పంపిణీ చేశామని, వీటి ద్వారా 16 లక్షల 67 వేల 936 మంది ప్రజలకు అదనంగా రేషన్ అందుతుందని మంత్రి తెలిపారు. మీసేవ కేంద్రాలు, ప్రజా పాలన కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తుల విచారణ పూర్తి చేసి అర్హులకు రేషన్ కార్డులను జారీ చేయాలని మంత్రి తెలిపారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ. ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని, ప్రభుత్వా నిబంధనల ప్రకారం కలెక్టర్లు ప్రణాళిక బద్దంగా యాసంగి పంట కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని సీఎస్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రెగ్యులర్ గా కలెక్టర్లు తనిఖీ చేయాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. ప్రతి రోజు జరుగుతున్న కొనుగోలు ప్రక్రియ పురోగతి పై కలెక్టర్ మీడియా సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా కొనుగోలు ప్రక్రియలు ఇబ్బందులు వస్తే వెంటనే పరిష్కరించి ఆ సమాచారం కూడా రైతులకు మీడియా ద్వారా తెలియజేయాలని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న పౌర సరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహన్ మాట్లాడుతూ.

రాష్ట్రంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా 7 లక్షల 70 వేల 477 మంది రైతుల నుంచి 49 .53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 8 వేల 42 కోట్లు మద్దతు ధర కింద చెల్లించామని అన్నారు.

గతం కంటే అధికంగా ఈ యాసంగి సీజన్ లో మనం ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. మే 15 నాటికి 2022-23 రబీ సీజన్ లో 25.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, 2023-24 రబీ సీజన్ లో 32.93 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యము కొనుగోలు చేస్తే ఈ సంవత్సరం 49.53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. ప్రతి రోజు అదనపు కలెక్టర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహిస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను

పర్యవేక్షిస్తున్నామని అన్నారు. మే నెలాఖరు నాటికి పకడ్బందిగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. వార్తా పత్రికలు సామాజిక మాధ్యమాల్లో వచ్చే అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని అన్నారు.

ధాన్యం రవాణా కు వాహనాల ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, కలెక్టర్, ఆర్.టి.ఓ , పోలీస్ అధికారులు సమన్వయంతో ఖాళీగా ఉన్న లారీలను పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలుకు కేటాయించాలని అన్నారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం బస్తాల అన్ లోడింగ్ ఆలస్యం కాకుండా చూడాలని, హమాలీల కొరత ఉండకుండా జాగ్రత్త పడాలని అన్నారు.

ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాళ్ళు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని బ్యాగులు ఉండాలని రైతులకు నేరుగా ఇవ్వవద్దని, మనం కొనుగోలు చేసిన ధాన్యం నింపేందుకు మాత్రమే వినియోగించాలని అన్నారు.

గత ఆరు నెలల కాలంలో రేషన్ తీసుకోకపోవడం, ఇతర రాష్ట్రాలకు చెందిన డూప్లికేట్ బెనిఫిషరీ, చనిపోయిన వారి పేర్లు ఉండటం వంటి వివిధ కారణాల వల్ల భారత ప్రభుత్వం నుంచి వచ్చిన సమాచారం ప్రకారం 96 వేల 240 రేషన్ కార్డుల పరిధిలోని లక్షా 62 వేల 777 మంది లబ్దిదారులు అనుమానాస్పదంగా ఉన్నారని, జిల్లాల వారీగా సంబంధిత జాబితా అందించామని, వీటిపై విచారణ చేసి వివరాలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు.

# వివాదాల్లో వేములవాడ రాజన్న ఆలయం

**కరీంనగర్ :** కోరిన కోర్కెలు తీర్చే కోడె మొక్కుల రాజన్న ఆలయం చుట్టూ రాజకీయ వివాదం మొదలైంది. ఆలయ విస్తరణపై అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం కాస్త వేములవాడ బంద్ కు దారి తీసింది. ఆలయాన్ని అభివృద్ధి చేస్తామంటే అభ్యంతరం ఎందుకంటు అధికార పార్టీ విపక్షాలను ప్రశ్నిస్తుంటే..అసలు సర్కార్ నిర్ణయమే తప్పంటు న్నారు అఖిల పక్ష నేతలు. ఇంతకీ వేములవాడ రాజన్న ఆలయంపై నెలకొన్న వివాదం ఏంటి? అధికార కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చెప్తుంది? ప్రతిపక్షాలు చేస్తున్నా డిమాండ్ ఏంటి?భక్తి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే వేములవాడ రాజ రాజేశ్వర స్వామి ఆలయ విస్తరణపై రాష్ట్ర ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. వచ్చే నెల జూన్ 15 నుంచి విస్తరణ పనులను ప్రారంభించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. గతేడాది నవంబర్ 20న సీఎం రేవంత్ రెడ్డి ఆలయ విస్తరణ పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు 47 కోట్ల రూపాయల నిధులను కూడా మంజురు చేశారు. వేములవాడ ఆలయ విస్తరణ కోసం 2025-2026 బడ్జెట్ లో దాదాపు 100 కోట్లను కేటాయించారు.శృంగేరి పీఠాధిపతుల పర్యవేక్షణలో ఆలయ విస్తరణ పనులు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆలయ విస్తరణ పనులు చేపడితే..భక్తుల దర్శనాలకు ఇబ్బంది కలగకుండా వేములవాడ ఆలయానికి దగ్గర్లో ఉన్న భీమేశ్వరాలయంలో దర్శనాలను కొనసాగించాలని నిర్ణయించడంపై విపక్ష నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. గుడిని మూసేసి విస్తరణ చేపడుతామంటే కుదరదని అఖిల పక్ష నేతలు ఆందోళనలు కొనసాగిస్తుండడంతో రాజన్న ఆలయం చుట్టూ రాజకీయ వివాదం మొదలైంది.వేములవాడ రాజన్నను నిత్యం వేలాది మంది భక్తులు దర్శిచుకుంటారు. ఇక ప్రత్యేక రోజుల్లో అయితే లక్షలాది మంది భక్తులు బారులు తీరుతుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆలయాన్ని మరింతగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్దం చేసింది. దేవాలయ ప్రధాన గర్భాలయం, మండప భాగాన్ని మెరుగు పరిచి, పురాతన నిర్మాణాలకు ఇబ్బంది కలగకుండా చుట్టూ కొత్త మండపాన్ని నిర్మిస్తారు. పాత నిర్మాణాన్ని అనుసరిస్తూ..కొత్త నిర్మాణంతో ఆలయాన్ని విస్తరిస్తారు.ఆలయంతో పాటు ధర్మగుండం, గుడి చెరువు ఇలా మొత్తం 35 ఎకరాల పరిధిలో నిర్మాణాలు చేపట్టనున్నారు. ఇప్పుడున్న ప్రాకారాలను విస్తరించడంతో పాటు స్వామి వారి కోనేరు, కళ్యాణకట్ట, కోడె మొక్కులు చెల్లించే దారి, అన్నదాన సత్రం, వసతి గృహాలు ఇలా అన్నీ ఒకే కాంప్లెక్స్ లో ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. అయితే అన్ని ఒకేసారి కాకుండా దశల వారీగా నిర్మాణాలు చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది.ఆలయ విస్తరణ పనులు దాదాపు ఏడాది పాటు కొనసాగే అవకాశం ఉండడంతో జూన్ నెలలో భీమేశ్వరాలయంలో అభిషేకాలు,




అన్నపూజాలు, కోడె మొక్కులు జరిపించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే పునర్నిర్మాణం పేరిట ఆలయాన్ని మూసి వేయొద్దంటు డిమాండ్ చేస్తున్నారు రాజన్న ఆలయ రక్షణ సమితి నాయకులు. రాజన్న ప్రధాన ఆలయంలోనే భక్తులకు అనుమతించి విస్తరణ పనులు చేపట్టాలని విపక్షాలు కోరుతున్నాయి. అలాగే ఆలయ పరిసర ప్రాంతాల్లో అన్యమత ప్రార్ధనా మందిరాలు లేకుండా చూడాలంటున్నారు బిజెపి నేతలు.బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు బంద్ కు పిలుపునివ్వడంతో ఆలయ విస్తరణ పనులపై విమర్శలు పెరుగుతున్నాయి. అసలు ఆలయాభివృద్ధికి ఎన్ని కోట్లు నిధులు మంజుర య్యాయో, ఏ రకమైన డిజైన్లు ఖరారు చేశారో వెల్లడించకుం డా జూన్ 15 నుంచి ఆలయాన్ని మూసి వేస్తామనడంపై బీజేపీ అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. ఆలయ నిర్మాణానికి తాము వ్యతిరేకం కాదంటున్న బీఆర్ఎస్?భక్తుల మనోభావా లకు భంగం కలిగించే విధంగా ప్రభుత్వం వ్యవహరించడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని బీఆర్ఎస్ నేతలు చెప్తున్నారు. ప్రభుత్వం చిత్తశుద్దితో ఆలయ అభివృద్ధి పనులు చేపడుతుంటే బీజేపీ, బీఆర్ఎస్ నేతలు అడ్డుపడుతున్నారంటూ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆలయ విస్తరణ పనులు జరిగే సమయంలో స్వామి వారికి నిత్యం జరిగే పూజాకైంకర్యాలన్నీ యధావిధిగానే కొనసాగుతాయాని, ఆలయ మూసివేత ఉండదని స్పష్టం చేస్తున్నారు. రాజన్న ఆలయంలో చేసే పూజలను భీమేశ్వరాలయంలో ఎలా చేస్తారంటూ ప్రతిపక్ష నేతలు ప్రశ్నిస్తున్నారు. గతంలో కాశీ, అయోధ్యలో దర్శనాలకు ఇబ్బంది లేకుండా చూసినట్లుగానే వేములవాడ విస్తరణ పనులు జరగాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఇలా అధికార, ప్రతిపక్ష నేతల మధ్య గుడి అభివృద్ధిపై తలో అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తుండడంతో.. రాజన్న ఆలయం చుట్టూ రాజకీయం కొనసాగినట్లవుతోంది. అతిపెద్ద దేవస్థానంగా గుర్తింపు పొందిన వేములవాడ రాజన్న ఆలయంలో 1979లో జరిగిన పనులే తప్ప మళ్లీ ఇప్పటివరకు ఒక్క అభివృద్ధి పని కూడా జరగలేదు. రాజన్న ఆలయానికి భక్తుల సంఖ్య పెరగడం, ఆలయం ఇరుకుగా ఉండడంతో కొన్నేళ్లుగా భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2015 జూన్ 18న సీఎం హోదాలో వేములవాడ రాజన్నను దర్శించుకున్న కేసీఆర్..ప్రతీ బడ్జెట్?లో 100 కోట్ల చొప్పున మొత్తం 400 కోట్లతో వేములవాడ ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని అప్పట్లో హామీ ఇచ్చారు.ఆ తర్వాత వేములవాడ టెంపుల్ డెవలప్‌మెంట్ అథారిటీ-వీటీడీఏని ఏర్పాటు చేశా రు. కానీ ఆలయంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆలయాన్ని విస్తరించాలని నిర్ణయించింది. అయితే విపక్షాల అభ్యంతరాల నేపథ్యంలో ఆలయ విస్తరణ పనులు ఎలా కొనసాగుతాయో అన్న ఉత్కంఠ నెలకొంది. మరి భగవంతునికి..భక్తునికి ఇబ్బంది లేకుండా దర్శనాలు ఎలా జరుగుతాయో అనేది చూడాలి.

# పాత వాహనాలకు చెక్...

**హైదరాబాద్ :** జీవితాంతం కష్టపడి డబ్బులు కూడా పెట్టుకుని.. లక్షలు పెట్టి వాహనాలు కొనుగోలు చేస్తున్నారు. అయితే ఈ వాహనాల్లో కొన్ని దొంగల పాలవుతున్నాయి. ఒకసారి ఏదైనా వాహనం దొంగిలించబడిందంటే తిరిగి దక్కించుకోవడం కష్టతరంగా మారింది. చాలామంది చోరులు వాహనాలను కొనుగోలు చేసిన తర్వాత వెంటనే నెంబర్ ప్లేట్లను మార్చేసి.. ముఖ్యమైన పార్కులను కూడా తీసేస్తున్నారు. అలా చేసి ఇతర రాష్ట్రాల్లో విక్రయిస్తున్నారు. అయితే ఈ సమస్యను పరిష్కరించడానికి గతంలో కొందరు సుప్రీంకోర్టులో పిటీషన్ వేయగా కొన్ని ఆదేశాలను జారీ చేసింది. ఆ ఆదేశాలను ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం అమలు చేయబోవుంది. 2025 సెప్టెంబర్ నుంచి ప్రతి వాహనానికి హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్ ఉండాలని నిర్ణయించింది. అయితే ఈ నెంబర్ ప్లేట్ను ఇంటికే తెచ్చుకునే అవకాశం ఉందా? అంటే కచ్చితంగా ఉంది. ఇందుకోసం ఆన్లైన్లో అప్లై చేయాల్సి ఉంటుంది. అది ఎలాగంటే?సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 2019 కంటే ముందు వాహనాలు కొనుగోలు చేసుకున్న వారు ను తప్పనిసరిగా ఉంచుకోవాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం సెప్టెంబర్ 30 2025 గడువుగా నిర్ణయించింది. ఈ లోగా వాహనాలు ఉన్నవారు సెక్యూరిటీ ప్లేట్లు తప్పనిసరిగా మార్చుకోవాలని పేర్కొంది. హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్ వల్ల దొంగతనాలను అరికట్టవచ్చని, అలాగే రహదారి భద్రత ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపింది. అయితే సాధారణంగా హాయ్ సెక్యూరిటీ నెంబర్ ప్లేట్ ను మార్చుకోవాలంటే రేడియం సెంటర్ లోకి వెళ్లి చేంజ్ చేయాల్సి ఉంటుంది. ఇలా మార్చుకుంటే కనీసం రూ. 320 నుంచి రూ. 400 వరకు చార్జ్ అవుతుంది. అయితే కొందరు వీటిని నాణ్యమైనవిగా ఇవ్వడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. ఇలాంటి సమయంలో నేరుగా రిజిస్ట్రేషన్ శాఖ నుంచే ఐ సెక్యూరిటీ నెంబర్ ప్లేట్లు ఇంటికి తీసుకువచ్చే అవకాశం ఉంది. ఆన్లైన్లో అప్లై చేసుకోవడం ద్వారా పై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ ఇంటికే వస్తుంది. అదెలా చేయాలంటే?

## డేటా సెంటర్ల హబ్‌గా హైదరాబాద్

-మొదటిపేజీ తరువాయి

చేరుకుంటుందన్నారు. ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ ను అందిస్తున్నట్లు సీఎం రేవంత్ కు అధికారులు వివరించారు. ఈ మేరకు సీఎం రేవంత్ మాట్లాడుతూ.. 'వచ్చే మూడేళ్లలో ప్రభుత్వం తీసుకువచ్చే ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల వల్ల విద్యుత్ డిమాండ్ పెరుగుతుంది. వచ్చే మూడేళ్ల విద్యుత్ అవసరాల కోసం ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి. రాష్ట్రంలో నిర్మించే నీటిపారుదల ప్రాజెక్టుల విద్యుత్ అవసరాలను దృష్టి లో ఉంచుకోవాలి. రైల్వే లైన్లు, మెట్రో , ఇతర మాస్ ట్రాన్స్ పోర్ట్ ల విద్యుత్ అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలి. గ్రేటర్ హైదరాబాద్ తో పాటు ఇతర కార్పొరేషన్ల విద్యుత్ అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలి. కొత్త గా ఏర్పాటు చేయబోయే డేటా సెంటర్లు, పారిశ్రామిక వాడలకు కావాల్సిన విద్యుత్ అవసరాలను దృష్టి లో ఉంచుకోవాలి. భవిష్యత్తులో హైదరాబాద్ డేటా సెంటర్ల హబ్‌గా మారబోతోంది. హైదరాబాద్ లో డేటా సిటీ ఏర్పాటు చేయబోతున్నాం. రీజనల్ రింగ్ రోడ్డు పరిధి లో నిర్మించే రేడియల్ రోడ్లు, శాటిలైట్ టౌన్ షిప్ లకు కావాల్సిన విద్యుత్ అవసరాలపైన హెచ్ఎండీఏ తో సమన్వయం చేసుకోవాలి. క్షేత్రస్థాయిలో విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా సబ్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేసుకోవాలి. విద్యుత్ లైన్ల ఆధునీకరణ పైన దృష్టి సారించాలి. ఫ్యూచర్ సిటీ లో పూర్తి భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలి. ఫ్యూచర్ సిటీలో విద్యుత్ టవర్లు, పోల్స్, లైన్స్ బహిరంగంగా కనిపించడానికి వీలులేదు..

విద్యుత్ లైన్ల ఆధునీకికరణపైన దృష్టి సారించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఫ్యూచర్ సిటీలో పూర్తి భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఫ్యూచర్ సిటీలో విద్యుత్ టవర్లు, పోల్స్, లైన్స్ బహిరంగంగా కనిపించడానికి వీలులేదని ఆదేశించారు. హై టెన్షన్ లైన్లను కూడా అక్కడి నుంచి తరలించాల్సి ఉంటుందని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో స్మార్ట్ పోల్స్‌ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలని సూచించారు. సెక్రటేరియట్, నెక్లెస్ రోడ్, కేబీఆర్ పార్కు వంటి ప్రాంతాల్లో స్మార్ట్ పోల్స్‌ను తీసుకురావాలని చెప్పారు. 160 కిలోమీటర్ల అవుటర్ రింగ్ రోడ్‌లో సోలార్ విద్యుత్ ఉత్పత్తి కోసం కావాల్సిన ప్రణాళికలను సిద్ధం చేయాలని అన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలోని ఫుట్‌పాత్‌లు, నాలాల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు.

హై టెన్షన్ లైన్ల ను కూడా అక్కడి నుంచి తరలించాల్సి ఉంటుంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో స్మార్ట్ పోల్స్ ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలి. సెక్రటేరియట్, నెక్లెస్ రోడ్, కేబీఆర్ పార్కు వంటి ప్రాంతాల్లో స్మార్ట్ పోల్స్ ను తీసుకురావాలి. 160 కిలో మీటర్ల అవుటర్ రింగ్ రోడ్ లో సోలార్ విద్యుత్ ఉత్పత్తి కోసం కావాల్సిన ప్రణాళికలను సిద్ధం చేయాలి. జీహెచ్ఎంసీ పరిధిలోని ఫుట్ పాత్ లు, నాలాల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఉన్న అవకాశాలను పరిశీలించాలి' అని సీఎం రేవంత్ పేర్కొన్నారు.

## మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై దర్యాప్తు చేయించగలరా..

-మొదటిపేజీ తరువాయి

ఆయన ఆరోపించారు. దురదృష్టవశాత్తూ ఇది బహిరంగంగా రహస్యంగానే ఉందని వ్యాఖ్యానించారు.దఈ 30 శాతం కమీషన్ ప్రభుత్వంలో కమీషన్లు లేనిదే మంత్రులు ఏ ఫైల్ మీద సంతకం పెట్టడం లేదని మంత్రి కొండా సురేఖ బహిరంగంగానే చెప్పారని కేటీఆర్ అన్నారు. సచివాలయం ముందే కాంట్రాక్టర్లు ధర్నాకు దిగడం ఈ అవినీతి బాగోతాన్ని బట్టబయలు చేస్తుందని చెప్పారు. మంత్రి కొండా సురేఖ తెగించి కమీషన్లు తీసుకుంటున్న మంత్రుల పేర్లను బయటపెట్టాలని కోరారు. మంత్రి కొండా సురేఖ చేసిన అవినీతి ఆరోపణలపై దర్యాప్తునకు ఆదేశించగలరా అని రేవంత్ రెడ్డి, రాహుల్‌గాంధీని ప్రశ్నించారు

## కాళేశ్వరం కమిషన్ నిర్ణయం.. వారిని బహిరంగ విచారణకు పిలవొద్దు

**హైదరాబాద్:** కాళేశ్వరం కమిషన్ విచారణ తుది దశకు చేరుకుంది. బహిరంగ విచారణకు పొలిటికల్ లీడర్లను విచారణకు పిలువొద్దని కమిషన్ సూత్రప్రాయంగా నిర్ణయించింది. దీంతో కేసీఆర్, హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌కు ఊరట లభించినట్లైంది. లీగల్ సమస్యలు రాకూడదనే ఉద్దేశ్యంతో వారిని విచారణకు పిలవకూడదని నిర్ణయం తీసుకుంది. డాక్యుమెంట్ ఆధారాలతో కమిషన్ ఫైనల్ రిపోర్ట్ ఇవ్వనుంది. దాదాపు 4వందల పేజీల రిపోర్ట్‌ను కమిషన్ తయారు చేసింది. ఈ నెల 20వ తేదీ తర్వాత ప్రభుత్వానికి కమిషన్ చీఫ్ జస్టిస్ పినాకి చంద్రఘోష్ రిపోర్ట్ ఇవ్వనుంది. కాగా, కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ కోసం కమిషన్ గడువును ఈ నెల 31 వరకు తెలంగాణ ప్రభుత్వం పొడిగించిన సంగతి తెలిసిందే. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల నిర్మాణంలో లోపాలపై విచారణ కోసం ప్రభుత్వం గత ఫిబ్రవరిలో కమిషన్‌ను నియమించగా, 100 రోజుల్లో నివేదిక సమర్పించాలని సూచించింది. ఆ తర్వాత క్రమంగా కమిషన్ గడువును పొడిగిస్తూ వచ్చింది. రిపోర్ట్ రెడీ కాకపోవడంతో గడువును మే 31 వరకు ప్రభుత్వం పొడిగించింది.

## ఆరోగ్య సంరక్షణలో తెలంగాణ టాప్ కేసీఆర్ ప్రభుత్వానికి కేంద్రం కితాబు

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రం బీఆర్ఎస్ పాలనలో మాతా?శిశు ఆరోగ్య సంరక్షణలో గణనీయమైన పురోగతి సాధించి, దక్షిణ భారతదేశంలో కేరళ తర్వాత రెండవ స్థానంలో నిలిచింది. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 2019?2021 నమూనా నమోదు వ్యవస్థ (ఎస్ఆర్ఎస్) గణాంక నివేదిక ప్రకారం, తల్లి మరణాల రేటు (ఎంఎంఆర్), శిశు మరణాల రేటు (ఐఎంఆర్) తగ్గించడంలో తెలంగాణ రాష్ట్రం దేశ సగటును మించి అద్భుత పనితీరు కనబరిచింది. ఈ విజయం రాష్ట్రంలో అమలైన ఆరోగ్య కార్యక్రమాలకు, ముఖ్యంగా గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన చర్యలకు నిదర్శనంగా నిలుస్తుంది.ఎస్ఆర్ఎస్ నివేదిక ప్రకారం, తల్లి మరణాల రేటు (ఎంఎంఆర్)లో తెలంగాణ 45తో దక్షిణ భారతదేశంలో కేరళ(20) తర్వాత రెండో స్థానంలో ఉంది. దేశ సగటు ఎంఎంఆర్ 93గా ఉండగా, దక్షిణ భారత సగటు 47గా నమోదైంది. ఇతర దక్షిణ రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ (46), తమిళనాడు (49), కర్ణాటక (63)తో పోలిస్తే తెలంగాణ గణనీయంగా మెరుగైన స్థితిలో ఉంది. ఉత్తర రాష్ట్రాలైన మధ్యప్రదేశ్ (175), ఛత్తీస్‌గఢ్ (132), ఉత్తరప్రదేశ్ (151)లతో పోల్చినప్పుడు తెలంగాణ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ శ్లాఘనీయమైన పనితీరును కనబరిచింది.

శిశు మరణాల రేటులో గణనీయమైన తగ్గుదల

శిశు మరణాల రేటు (ఐఎంఆర్) విషయంలోనూ తెలంగాణ రాష్ట్రం దేశ సగటు (27) కంటే మెరుగైన పనితీరును చూపింది. తెలంగాణలో ఐఎంఆర్ 20గా నమోదైంది, ఇది కేరళ(6), తమిళనాడు(12), కర్ణాటక(17), ఆంధ్రప్రదేశ్(22)తో పోలిస్తే గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. 2014లో తెలంగాణ ఏర్పడినప్పుడు ఐఎంఆర్ 39గా ఉండగా, 2021 నాటికి ఇది 20కి తగ్గడం విశేషం. గ్రామీణ ప్రాంతాల్లో ఐఎంఆర్ 23, పట్టణ ప్రాంతాల్లో 16గా నమోదైంది, ఇది రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణ సేవల సమర్థతను తెలియజేస్తుంది.ఐదేళ్లలోపు చిన్నారుల మరణాల రేటు(అండర్?5 మోర్టాలిటీ రేట్)లో కూడా తెలంగాణ గణనీయమైన పురోగతిని సాధించింది. 2014?15లో ఈ రేటు 41గా ఉండగా, 2021 నాటికి 22కి తగ్గింది, ఇది దేశ సగటు(31) కంటే మెరుగైన స్థితిని సూచిస్తుంది. దక్షిణ రాష్ట్రాల్లో కేరళ(8), తమిళనాడు (14) తర్వాత తెలంగాణ ఈ విషయంలో మూడో స్థానంలో నిలిచింది.మాతా?శిశు ఆరోగ్య సంరక్షణలో సాధించిన ఈ విజయం బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన వివిధ ఆరోగ్య కార్యక్రమాల ఫలితంగా చెప్పవచ్చు. కేసీఆర్ కిట్ పథకం, ఆరోగ్యశ్రీ, గర్భిణీ సంరక్షణ కేంద్రాల బలోపేతం, గ్రామీణ ఆరోగ్య సౌకర్యాల మెరుగుదల, పోషకాహార కార్యక్రమాలు వంటి చర్యలు ఈ విజయంలో కీలక పాత్ర పోషించాయి. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులకు, బాలింతలకు అందించిన పోషకాహారం, టీకాల కార్యక్రమాలు, ఆసుపత్రుల్లో సమర్థవంతమైన సేవలు ఈ రేట్ల తగ్గింపునకు దోహదపడ్డాయి. తెలంగాణ ఆరోగ్య సంరక్షణ విజయాలు దక్షిణ భారత రాష్ట్రాలతో పోల్చినప్పుడు మరింత స్పష్టమవుతాయి. తల్లి మరణాల రేటు (ఎంఎంఆర్): కేరళ (20), తెలంగాణ (45), ఆంధ్రప్రదేశ్ (46), తమిళనాడు (49), కర్ణాటక (63). శిశు మరణాల రేటు (ఐఎంఆర్): కేరళ (6), తమిళనాడు (12), కర్ణాటక (17), తెలంగాణ (20), ఆంధ్రప్రదేశ్ (22). ఐదేళ్లలోపు మరణాల రేటు: కేరళ (8), తమిళనాడు (14), తెలంగాణ (22).

# ప్రశాంతంగా వ్యవసాయ యూనివర్సిటీ నాన్ టీచింగ్ ఉద్యోగుల ఎన్నికలు







**నేటి ఫలితాలు..**

**రాజేంద్రనగర్,మే16(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని నాన్ టీచింగ్ ఉద్యోగుల గుర్తింపు సంఘం ఎన్నికలు శుక్రవారం ప్రశాంతంగా జరిగాయి.అధ్యక్షులుగా మాజీ అధ్యక్షులు ఎన్.శ్రీనివాస్ యాదవ్,పి.మహేష్ రెండు ప్యానళ్లుగా ఏర్పడి బరిలో నిలిచారు. తమదంటే తమది గెలుపుగా గత వారం రోజులుగా ప్రచారం ఉత్కంఠంగా నిర్వహించారు. రాజేంద్రనగర్ క్యాంపస్‌లోనే దాదాపు 400 ఓటర్లు ఉండడంతో ఎక్కువ ప్రచారం ఇక్కడే నిర్వహించారు.రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 697 ఓట్లు ఉండగా,అందులో ఇటీవల ఇద్దరు వ్యక్తులు రిటైర్డ్ అయ్యారు. దాదాపుగా శుక్రవారం 95 శాతం ఓటింగ్ జరిగింది.శనివారం రాజేంద్రనగర్‌లోని క్యాంపస్‌లో ఓట్ల లెక్కింపు ఉంటుంది.ఈసారి కూడా తమదే గెలుపని శ్రీనివాస్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.సభ్యులు కొత్త తరాన్ని కోరుకుంటున్నారంటూ ప్రత్యర్థి పి.మహేష్ తమదే గెలుపుగా భావిస్తున్నారు.శ్రీనివాస్ యాదవ్ ప్యానల్లో అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ఎం.రాజు ఉపాధ్యక్షులుగా ఎం.దశరథం,ప్రధాన కార్యదర్శిగా జయరాజు, సంయుక్త కార్యదర్శిగా పరమేశ్ పోటీలో ఉండగా.. ఉపాధ్యక్షులుగా ఎం.కృష్ణ ప్రధాన కార్యదర్శిగా అమృత్ రెడ్డి,సంయుక్త కార్యదర్శిగా శ్రీధర్, కార్యనిర్వాహక కార్యదర్శిగా సోమ కవిత, తదితరులు పోటీలో ఉన్నారు. తమ దంటే తమది గెలుపుని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

**నేడే విశ్వవిద్యాలయంలో కౌంటింగ్..**

ఈనెల 17న శనివారం విశ్వవిద్యాలయం క్యాంపస్‌లో ఫలితాలు వెలవరించనున్నారు. ఎన్నికల అధికారిగా డాక్టర్ శ్రీధర్ వ్యవహరించ నున్నారు.12 కేంద్రాలలో ఎన్నికలు జరిగాయి. వాటిలో నాలుగు కేంద్రాలు రాజేంద్రనగర్‌లో ఉండగా,మిగతా ఎనిమిది కేంద్రాలు ఆయా జిల్లాల్లో ఉన్నాయి.

# అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాల్లో అన్యాయం

తెలంగాణలోని విశ్వవిద్యాలయాల్లో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ పద్ధతిలో అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపడం అభినందించ దగ్గ విషయం. గత దశాబ్ది తెలంగాణలో విద్యావ్యవస్థ అభివృద్ధికి అనేక పరిమి తులు ఏర్పడ్డాయి. ప్రాథ మిక విద్య మొదలు ఉన్నత విద్యవరకు గత ప్రభుత్వం సరైన దృష్టి సారించలేదన్న విషయాన్ని గత ప్రభుత్వాన్ని గద్దె దించి తెలంగాణ సమాజం అర్థం చేయించింది. ఏ సమాజంలో నైనా విద్య మొదటి ప్రాధాన్యత అవ్వాలి. కానీ, మన రాష్ట్రంలో ఆ పరిస్థితి లేదు. కర్ణుని చావుకి సవాలక్ష కారణాలంటూ దీనికి అనేక కారణాలు న్నాయి.కానీ, వర్తమాన సమాజం ఈ పరిస్థితి మారాలని కోరుకుం టున్నది. ప్రపంచీకరణ ప్రభావం, పెట్టుబడి ప్రవాహం వల్ల విద్య ప్రాథమిక హక్కుగా, నైతిక బాధ్యతగా గుర్తించ బడటం లేదు. కేవలం ఒక పారిశ్రామిక రంగంగా తయారైంది. తెలంగాణ రాజధానిగా, మిని ఇండియాగా పిలవబడుతున్న హైదరాబాద్‌లో ఉన్నత విద్య ముఖ్యంగా ప్రయివేటు రంగం చేతుల్లోకి వెళ్లిపోయింది. ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యపై దృష్టిని కేంద్రీకరించడం లేదు. గత మూడు దశాబ్దాలుగా నెలకొన్న రాజకీయ, ఆర్థిక కారణాల వల్ల దేశవ్యాప్తంగా ఒక అసమ సమాజం ఏర్పడింది. దీనివల్ల పేద, మధ్య తరగతి వర్గాలకు నాణ్యమైన విద్య దూరమైంది, ఈ పరిస్థితి మారాలి. రాష్ట్రంలో ఉన్నత విద్యాశాఖ పరిధిలోని పన్నెండు విశ్వవిద్యాలయాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ల భర్తీకి తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి విధి, విధానాలను 4ఏప్రిల్ 2025 జీవో నెంబర్21 ద్వారా ఖరారు చేసింది. ఇది నియ మించిన ఉన్నతస్థాయి కమిటీ ఈ సిఫారసులను చేసినట్లు, వాటిని ఆమోదించినట్లు ప్రకటిం చింది. నిజానికి ఈ విశ్వవిద్యాలయాల్లో గత ఇరవైయేండ్లుగా పనిచేస్తున్న కాంట్రాక్ట్, పార్ట్ టైమ్ అధ్యాపకుల స్థానాన్ని నిర్ధారించకుండా రిక్రూట్‌మెంట్ ప్రస్తావన తీసుకురావడం ద్వారా గత నెలరోజులుగా వివిధ రూపాల్లో నిరసన వ్యక్తమ వుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ఇక జీవో 21ని క్షుణ్ణంగా పరిశీలిస్తే గనుక గతంలో ఉన్న నిబంధనల స్థానంలో మూడు దశల స్క్రూటినీ విధానాన్ని అనుసరిస్తూ విశ్వవిద్యాల యాలు ఖాళీలను భర్తీ చేయాలని ప్రతిపాదించింది. ఈ విధా నాలను ప్రతీ విశ్వవిద్యాలయం తమ పాలకమండలిలో ప్రవేశపెట్టి, ఆమోదించుకోవాల్సి ఉంటు ందని ఉన్నత విద్యామండలి సూచించింది. జీవో నెం. 21 అనుబంధం 1లో ఎ,బి,సి అనే విభజనల్లో స్క్రూటినీ విధా నాలను సూచించింది. ఈ మూడు దశల్లో అభ్యర్థి విషయ పరి జ్ఞానం, సబ్జెక్ట్ ప్రెజెంటేషన్, రీసెర్చ్ ఆప్టిట్యూడ్, వ్యక్తిత్వాల ఆధా రంగా మార్కులు కేటాయిస్తుంది. ఇది మా ర్కుల విభజన, స్క్రూటినీ విధా నం. ఇది సహజ న్యాయానికి, యూజీసి నిబంధనలకు పూర్తి విరుద్ధం ఉన్నత విద్యామండలి ప్రతిపాదించిన స్క్రూటినింగ్ విధా నాలను లోతుగా గమనిస్తే అనేక లోటు పాట్లు ఉన్నాయనే విషయం అర్థమవు తున్నది. అసిస్టెంట్ ప్రొఫెసర్ల భర్తీకి సంబం ధించి ఇప్పటివరకు రెండు దశల స్క్రూటినీ పద్ధతినే పాటిస్తున్నారు. మొదటి దశలో ఎపిఐ స్కోర్ వంద మార్కులు, ఇంటర్వ్యూ, ప్రజం టేషన్‌కి యాభై మార్కులను కేటాయి స్తారు. ఈ పద్ధతినే చాలా వరకు కేంద్రీయ విశ్వ విద్యాల యాలు అనుసరిస్తున్నాయి. కానీ, తెలంగాణ ఉన్నత విద్యామండలి ప్రతిపాదిత కమిటీ రూపొం దించిన ఈ



జీవోలో ఈ పద్ధతిని మార్చారు. స్క్రూటినింగ్ విధానాన్ని మూడు దశలకు పెంచి, ఎ- 50, బి - 30, సి - 20 అని మార్కులకు పరిమితం చేస్తూ, మిగతా వాటితో కలపకుండా వాటిని కట్టడి చేశారు. ఇది అనాలోచిత నిర్ణయం. ఇక ప్రతిపాదిత 'ఎ' దశలో పీహెచ్‌డీకి పది మార్కులు మాత్రమే కేటాయించారు. నిజానికి దేశవ్యాప్తంగా చాలా రాష్ట్రాలు, కేంద్రీయ విశ్వవిద్యాలయాలు అసిస్టెంట్ ప్రొఫె సర్ల నియామకాల్లో 25 నుండి 30 మార్కులను కేటాయిస్తున్నాయి. ఇక్కడ గమనించాల్సిన విషయమేమిటంటే అత్యున్నత డిగ్రీగా పేరు ఉన్న పీహెచ్‌డీ కన్నా, పీజీకి మార్కులు అధికంగా కేటాయించారు. ఇదెక్కడి విధానమో జీవో రూపకర్తలకే తెలియాలి.అలాగే బోధనాను భవానికి ఏడాదికి ఒక మార్కు చొప్పున గరిష్టంగా పది మార్కులిస్తున్నారు. అలాగేపోస్ట్ డాక్టోరల్, రీసెర్చ్ అసోసియేట్ షిప్‌లకి సంబంధించి ఐదు మార్కులు వేస్తున్నారు.ఇందులో అభ్యర్థి ముప్తై మార్కుల్లో సాధిం చిన మార్కుల ఆధారంగానే ప్రతి పాదిత సి దశలోకి 1:5 పద్ధతిలో ఎంపిక చేస్తామని ప్రకటించారు. దీనివల్ల నూత నంగా పీహెచ్‌డీ పూర్తి చేసుకున్న అభ్యర్థులు బోధన, పరిశోధా నుభవం విష యంలో తీవ్రంగా నష్ట పోతున్నారు. స్క్రూటినీ అనేది అభ్యర్థి మెరిట్ ఆధారంగా జర గాలి కానీ, ఇందులో అనుభవం పేరుతో స్క్రూటినీ జరుగుతుంది. ఇది సహజ న్యాయ సూత్రానికి వ్యతిరేకం. అలాగే ఎటువంటి వివక్షత చూపకుండా సమాన అవకాశాలు కల్పించే భారత రాజ్యాంగం ఆర్టికల్ 16కి ఈజీవో పూర్తి విరుద్ధం. ముప్తై మార్కుల్లో నూత నంగా పీహెచ్‌డీ పూర్తి చేసు కున్న అభ్యర్థి సహజంగానే పదిహేను మార్కులు కోల్పో తాడు. సగం మార్కులు కోల్పోయిన తర్వాత మిగతా పదిహేను మార్కులకు పోటీ పడి తర్వాతి దశలోకి ఎలా వెళ్లగలరు? ఇంత స్పష్టంగా సమస్య అర్థమవు తుంది. అభ్యర్థి మెరిట్‌ను ప్రతి పాదిత స్థానానికి సూచించిన అర్హతల్లో చూడాలి కానీ, అనుభవం ఏనాటికీ మెరిట్ కాజాలదు. ఈ అభ్యంతరం పట్ల ఈ జీవో రూపకర్తలు ప్రత్యేకంగా దృష్టి సారించాల్సిన అవ సరం ఉంది. అయినా విశ్వ విద్యాలయ స్థాయి అధ్యాపక స్థితికి మొదటి అడుగు (డోర్‌స్టెప్) అయిన అసిస్టెంట్ ప్రొఫెసర్ స్థానా నికి ఎక్స్‌పీరియన్స్‌ని ప్రధానం చేసి, ఈ మార్కుల తోనే స్క్రూటినీ చేస్తామని చెప్పడం అప్రజాస్వామికం.


'బి' దశలోకి వచ్చిన అభ్యర్థి మెరిట్‌ని పరిగణలోకి తీసుకోకుండా "బోధనానుభవం, పరిశోధానుభవం" పేరుతో మార్కులను కేటా యించి, ఇంటర్వ్యూ దశలోకి పంపుతున్నారు. దీనివల్ల బోధన, పరిశోధనలపై మక్కువతో ఉన్న నూతన అభ్యర్థులకు ఉన్నత విద్యామండలి ప్రతిపాదించిన విధి, విధానాలే అడ్డంకిగా మారు తున్నాయి. వీరు అసిస్టెంట్ ప్రొఫెసర్‌షిప్‌కి అనర్హులని నూటికి నూరు శాతం ప్రకటిస్తు న్నాయి. యూనివర్సిటీల్లో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకుల బోధనానుభవాన్ని పరిగణలోకి తీసుకోవడం లేదు. విచిత్రమేమిటంటే యూని వర్సిటీ పరిధిలోని ప్రయివేటు కళాశాలల్లో పని చేస్తున్న వారికి సర్వీసును అంగీకరిస్తూ, మాతృ విశ్వవిద్యాలయాల్లో బోధన చేస్తున్నవారికి సర్వీసును పరిగణలోకి తీసుకోకపోవడం. వర్సిటీ పరీక్ష పెట్టి, ఇంటర్వ్యూ చేసి పార్ట్ టైమ్ బోధకులను ఎంపిక చేసింది. యూని వర్సిటీలు అధ్యాపకులను ఎంపిక చేసిన ఈ విధానం మంచిది కాదా? తనని తానే దోషి అని పిలుచు కుంటుందా? అనే విషయాలను తేల్చాల్సిన అవసరం ఉంది. అలాగే ఈ జీవోలో ప్రస్తావిం చిన 'ఎ' దశ స్క్రూటినీ విధానం ఆబ్జెక్టివిటీకి దగ్గరగా ఉంది. కానీ, బి, సి దశల్లో కేటాయించిన మార్కుల విషయంలో సబ్జెక్టివిటీ చోటుచేసుకునే అవకాశం ఎక్కువగా ఉంది. ఉన్నత విద్యా సంస్థల్లో బాధ్యతాయుతమైన అసిస్టెంట్ ప్రొఫె సర్ల నియామకం పారదర్శకంగా, న్యాయంగా జరగాలంటే ఈ జీవోలోని అంశాలను మరింత పారదర్శకంగా తయారు చేయాల్సిన అవసరం ఉంది. అప్పుడు మాత్రమే సమాజం కోరుకుం టున్న బాధ్యతాయుతమైన, సుశిక్షిత, ప్రతిభా వంతమైన అభ్యర్థులు బోధకులుగా మారే అవ కాశం ఉంటుంది. కనుక ఇలాంటి అప్రజాస్వామిక, సహజ న్యాయ సూత్రాలకు వ్యతిరేకంగా ఉన్న మూడు దశల స్క్రీనింగ్ విధానాన్ని, ఇతర అభ్యంతరాల ను పరిగణలోకి తీసుకుని, మెరిట్ ఆధారంగా స్క్రూటినీ విధానాలను రూపొందిం చాలి. జీవో నెంబర్ 21ని వెనక్కి తీసుకోవాలి. తెలంగాణ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకానికి ప్రాతిపదికను తయారు చేయాలి.


## సంపాదకీయం

# వర్సిటీలనూ వదలని ట్రంప్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పాలనాపరమైన అంశాలపై దృష్టి పెట్టడం కన్నా తన మాట వినని వారిని ఎలా లొంగదీసుకోవాలనే దానిపైనే ఎక్కువ దృష్టి పెడుతున్నట్టు కనిపిస్తోంది. ట్రేడ్ వార్ పేరుతో కెనడా, చైనా వంటి దేశాలను లొంగదీసుకోవడానికి ప్రయత్నించిన ట్రంప్ చివరికి తన మాట వినని విద్యాసంస్థలను కూడా వదలి పెట్టడంలేదు. ప్రపంచ ప్రఖ్యాతి చెందిన యూనివర్సిటీల్లో ఒకటైన హార్వర్డ్ విశ్వవిద్యాలయంపై ఆయన ప్రకటించిన యుద్ధమే దీనికి ఉదాహరణ. హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో జరిగే నియామక పద్ధతుల ప్రవేశ విధానల్లో మార్పులు చేయాలని, ఫేస్‌మాస్క్‌లను నిషేధించాలని ట్రంప్ సర్కార్ గతంలో నిబంధనలు జారీ చేసింది. దీనిపై స్పందించిన హార్వర్డ్ వర్సిటీ ప్రెసిడెంట్ అలాన్ గార్బర్ ఆ డిమాండ్లను వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించారు. ఏ ప్రభుత్వమైనా విశ్వవిద్యాలయాల్లో ఏమి బోధించాలి, ఎవరిని చేర్చుకోవాలి, నియమించుకోవాలి లేదా ఏరంగాలను ఎంచుకోవాలో నిర్దేశించకూడదని స్పష్టం చేశారు. హార్వర్డ్ ధిక్కారాన్ని తీవ్రంగా పరిగణించిన ట్రంప్ సర్కార్ విశ్వవిద్యాలయానికి అందించే 2.2 బిలియన్ డాలర్ల గ్రాంట్లను గత వారం స్తంభింపజేసింది. అంతేకాకుండా వర్సిటీకి సంబంధించిన 60 మిలియన్ డాలర్ల ఫెడరల్ కాంట్రాక్ట్‌లను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. అంతేకాకుండా వైద్య పరిశోధనల కోసం వర్సిటీకి ఇచ్చే ఫెడరల్ గ్రాంట్లు, కాంట్రాక్టులను మరో బిలియన్ డాలర్ల మేర తగ్గించాలని కూడా ట్రంప్ యంత్రాంగం యోచిస్తున్నట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. దీనితో హార్వర్డ్ వర్సిటీ అనూహ్యంగా న్యాయస్థానాన్ని ఆశ్రయించింది.నిధులను నిలిపివేయడం ద్వారా సంస్థ విద్యాపరమైన నిర్ణయాలపై నియంత్రణ సాధించడానికి ట్రంప్ సర్కార్ యత్నిస్తోందని మసాచుసెట్స్‌లోని ఫెడరల్ కోర్టులో దావా వేసింది. అంతేకాకుండా ఇతర విశ్వవిద్యాలయాలను కూడా లక్షంగా చేసుకొంటోందని కేసులో ప్రస్తావించింది. వాస్తవానికి ట్రంప్ సర్కార్ దేశంలోని పలు విశ్వవిద్యాలయాలపైనా ఏదో ఒక కారణంపై చర్యలు తీసుకుంటూనే ఉంది. పౌర హక్కులను ఉల్లంఘించారన్న కారణంపై ఇప్పటికే కొలంబియా, పెన్సిల్వేనియా సహా కార్నెల్, నార్త్ వెస్ట్రన్ విశ్వవిద్యాలయాలకు అందించే నిధులను నిలిపివేసింది. నిబంధనలను అమలు చేయకపోతే కఠిన చర్యలు తీసుకుంటామంటూ మరో 60 విశ్వవిద్యాలయాలకు గత నెల విద్యా శాఖ లేఖలు రాసింది కూడా. తాజాగా జాతి వివక్ష ఘటనలు జరుగుతున్నాయన్న కారణంపై హార్వర్డ్‌కు ఇచ్చే గ్రాంట్లలో మరో 450 మిలియన్ డాలర్లు కోత విధిస్తున్నట్లు కూడా ట్రంప్ సర్కార్ ప్రకటించింది. ఇంతకీ హార్వర్డ్ వర్సిటీపై ట్రంప్‌కు ఎందుకింత ఆగ్రహం? 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి నేపథ్యం ఇందుకు కారణమని చెప్పాలి. ఈ దాడి తర్వాత ఇజ్రాయెల్ పాలస్తీనాపై దాడులు తీవ్రం చేయడం గాజా ప్రాంతంలో వందలాది మంది పాలస్తీనియన్లు మృతి చేయడం తెలిసిందే. ఈ నేపథ్యంలో అమెరికాలోని పలు విశ్వవిద్యాలయాల్లో ఇజ్రాయెల్ వ్యతిరేక ఆందోళనలు చెలరేగాయి. హార్వర్డ విశ్వవిద్యాలయంలోని సంస్థ ప్రధాన పోషకుడు జాన్ హార్వర్డ్ విగ్రహంపై కొందరు పాలస్తీనా అనుకూల విద్యార్థులు పాలస్తీనా జెండా ఎగరేశారు. వాస్తవానికి ఆ విగ్రహంపై అమెరికా జెండా ఉంటుంది.లేదంటే విదేశీ ప్రముఖులు వచ్చినప్పుడు వారి దేశ జెండాలను ఉంచుతారు. ఇదంతా జో బైడెన్ హయాంలో జరిగినప్పటికీ అ తర్వాత అధికార పగ్గాలు చేపట్టిన ట్రంప్ మాత్రం ఈ ఘటనలను మర్చిపోలేదు. స్వతంత్ర వ్యవస్థలుగా వ్యవహరిస్తున్న యూనివర్సిటీలను కట్టడిచేయాలని తీర్మానించుకొన్నారు. అమెరికాలోని విశ్వ విద్యాలయాల్లో నియామకాలకు సంబంధించిన నిబంధనల్లో మార్పులు చేయాలంటూ ట్రంప్ సర్కార్ పట్టుబడుతోంది. అయితే ఇందులో యూనివర్సిటీలు మాత్రం ససేమిరా అంటున్నాయి. న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్నాయి. హార్వర్డ్ విశ్వవిద్యాలయంపై ట్రంప్ సర్కార్ ప్రకటించిన యుద్ధం ప్రపంచ ప్రఖ్యాత వర్సిటీల్లో ఒకటైన దానిలో చదువుతున్న వేలాది మంది విద్యార్థులు, వందలాది మంది అధ్యాపకులపై ప్రభావం చూపించనుంది. 1636 లో స్థాపించిన ఈ విశ్వవిద్యాలయంలో సుమారు 6,800 మంది అండర్ గ్రాడ్యుయేట్లు, 14 వేల మంది పోస్టుగ్రాడ్యుయేట్ విద్యార్థులు అంటే దాదాపు 20 వేల మంది ప్రపంచం నలుమూలల నుంచి వచ్చి విద్యనభ్యసిస్తుంటారు. ఇన్ని వందల సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ విద్యా సంస్థకు ఘనమైన చరిత్ర ఉంది. వర్సిటీ పూర్వ విద్యార్థుల్లో 8 మంది అమెరికా అధ్యక్షులు, 30 మందికిపైగా విదేశీ దేశాధినేతలు, నోబెల్ లాంటి అంతర్జాతీయ అవార్డులు అందుకున్న పలువురు ఉన్నారు. అంతేకాకుండా వివిధ రంగాల్లో నిష్ణాతులైన అనేక మంది ఈ వర్సిటీలో ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రసంగాలు చేశారు. ఈ విధంగా అన్ని దేశాలకు చెందినవారికి ఈ వర్సిటీతో అనుబంధం ఉంది. ఇన్ని వందల సంవత్సరాలు ఓ వెలుగు వెలిగిన విశ్వవిద్యాలయం ఇప్పటి ట్రంప్ సర్కార్ నిర్ణయంలో వివాదాల్లో చిక్కుకోవడం విచారకరం. ఇది విద్యా రంగానికి చెందిన నిపుణులందరికీ బాధాకరమే. విద్యా సంస్థలకు రాజకీయాల మురికి అంటడం ఎంతమాత్రం మంచిదికాదు. న్యాయస్థానాల జోక్యంతోనైనా ట్రంప్ కళ్లు తెరుస్తారేమో చూడాలి.

# మే19 నుండి 25 వరకు జియాగుడ శ్రీరంగనాధస్వామి బ్రహ్మోత్సవాలు





**మెహిదీపట్నం,మే16 (సూర్యరేఖ)** కార్వాన్ నియోజకవర్గం జియాగుడ డివిజన్ పరిధిలోని శ్రీరంగనాథస్వామి ఆలయంలో మే 19 నుండి 25వరకు స్వామి వారి బ్రహ్మోత్సవాలు జరుగుతాయని శ్రీరంగనాథ సేవ సమితి ఫౌండర్ ట్రస్టీలు యస్.టి.చారి,శ్రీరంగం శేషాచారి,భద్రి చారి, ప్రధాన అర్చకులు శ్రీనివాస రంగనాథ,లు తెలిపారు.ఈ సందర్భముగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ...మే 22న సాయంకాలం 7.గంలకు కళ్యాణోత్సవం,మే 23న సాయంకాలం 7.గంలకు దేవాలయం నుండి పురానాపూల్ వరకు భక్తి శ్రద్ధలతో,భక్తుల కోలాహలంతో శ్రీరంగనాథస్వామి రథోత్సవం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.భక్తులు కుటుంబ సమేతంగా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి దివ్యాగ్రహాని కి పాత్రులై ధన్యజీవులు కాగలరని కోరారు. అంతకుముందు శ్రీరంగ నాథ సేవ సమితి ఫౌండర్ ట్రస్టీలు,వేధ పండితులు ఆలయ మర్యాదతో భారత రాష్ట్రసమితి కార్వాన్ నియోజకవర్గం ఇంచార్జ్ టాకూర్ జీవన్ సింగ్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమములో భారత రాష్ట్ర సమితి కార్వాన్ నియోజకవర్గం ఇంచార్జ్ టాకూర్ జీవన్సింగ్,పలువురుఆలయం సేవకులు పాల్గొన్నారు.



# కార్వాన్ ప్రజా గొంతుగా ఉత్తరపల్లి దయానంద్

**మెహిదీపట్నం,మే16 (సూర్యరేఖ)** కార్వాన్ డివిజన్ పరిధిలోని సహూకారి కార్వాన్ ప్రధాన రహదారి పలు ప్రాంతాల్లో తాగునీటిలో మురుగు నీరు కలిసి తాగే నీరు కలుషితం అయితుందని కార్వాన్ డివిజన్ బిజేవైఎం నాయకులు ఉత్తరపల్లి దయానంద్ తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఉత్తరపల్లి దయానంద్ మాట్లాడుతూ...గత కొని రోజులుగా సహూకారి కార్వాన్ లోని పలు ప్రాంతాల్లో తాగునీటిలో మురుగు నీరు కలిసి తాగే నీరు కలుషితం అయితుందదని,నీటి కాలుష్యం వల్ల ప్రజలు అనారోగ్య పరిస్థికి గురి అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.తాగు నీరు కలుషితంకు గల కరణాలను వెంటనే గుర్తించి,ఈ సమస్యని పరిష్కరించాని హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్, సివరేజ్ బోర్డు అధికారులను ఉత్తరపల్లి దయానంద్ కోరారు.ఈ విషయమై ఆన్లైన్ లో పిర్యాదు చేయడం జరిగిందన్నారు.జీవనాధారమైన తాగు నీరుతో ప్రజల ఆరోగ్యం ముడిపడి వుందని, ప్రజలు రోగాల భారిన పడకుండా స్వచ్ఛమైన తాగు నీరు సరఫరపై వాటర్ బోర్డ్ అధికారులు ప్రత్యకే ద్రుష్టి పెట్టాలని కోరారు.





# ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ.

నౌసిలాల్ నాయక్

**కామారెడ్డి మే16(సూర్య రేఖ)** మాచారెడ్డి రత్నగిరిపల్లి గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ,ముగ్గు పోయడం పోశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నౌసిలాల్ నాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది గత పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో రత్నగిరి పల్లి గ్రామానికి ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా రాలేదన్నారు.ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో రత్నగిరి పల్లి గ్రామానికి రేషన్ కార్డు,రైతు భరోస, రైతు బంధు ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగింది.రత్నగిరిపల్లి గ్రామం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మనమాచారెడ్డి, ముద్దుబిడ్డ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ లో షబ్బీర్,మాచారెడ్డి మండల అధ్యక్షులు నౌసిలాల్,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బ్రహ్మానందరెడ్డి,లకు రత్నగిరి పల్లి గ్రామం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారుఈ కార్యక్రమంలో మాచారెడ్డి మండల అధ్యక్షుడు నౌసిలాల్ నాయక్ మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజా ప్రభుత్వమని,ఇచ్చిన మాట తప్పకుండా ఇందిరమ్మ ఇల్లులను మాచారెడ్డి మండలంలో సుమారు 300 ఇల్లులతో మండలంలో పెద్ద ఎత్తున నిర్మించబోతున్నారు. దీనికి మన రాష్ట్రప్రభుత్వ సలహాదారుడు శవు షబ్బీర్ అలీ ప్రత్యేక కృషి ఉందని వారికి మండల తరపున ధన్యవాదాలు తెలుపడం జరిగింది. అలాగే లబ్ధిదారులందరూ ఇల్లు నిర్మించుకొని సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నౌసిలాల్ నాయక్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మినుకూరి బ్రహ్మానందరెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నారాగౌడ్, రాజా లింగం మక్బూల్, రత్నగిరిపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శిని సునీత, కారోబార్ గ్రామశాఖ అధ్యక్షుడు గొల్లపల్లి గంగ నర్సింలు, మల్లారపు రమేష్,మక్కల రవి,పోచవేని ప్రకాష్, జక్కుల సతీష్ మహమ్మద్ రంజాన్, పొన్నాల పోచయ్య మారుపాక నరసయ్య,మాదాసు నరసయ్య,పడిగే కృష్ణ,శేఖర్,తదితరులు పాల్గొన్నారు.



## వధు వరులను ఆశీర్వదించిన శ్రీ పరశురామ్ సేవా మండల వ్యవస్థాపక అధ్యక్షుడు నవరతన్ ఇండోరియా









**మెహిదీపట్నం,మే16 (సూర్యరేఖ)** మహారాణా ప్రతాప్ సేవా సమితి వారి కళ్యాణోత్సవంలో పాల్గొని వధు వరులను శ్రీ పరశురామ్ సేవా మండల వ్యవస్థాపక అధ్యక్షుడు నవరతన్ ఇండోరియా,ఠాకూర్ దినేష్ సింగ్, మనోజ్ సింగ్,నర్సింగ్ ఠాకూర్,టిఆర్ఎస్ నాయకురాలు శాంతి దేవి ప్రేమ్ అగర్వాల్,బాలాజీ హివారే తదితరులు ఆశీర్వదించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం.. నిత్య అవసర వస్తువులు పంపిణీ



**శివంపేట,మే16 (సూర్యరేఖ)**శివంపేట్ మండలంలోని దొంతి గ్రామంలో బుద్ధుల లక్ష్మి మృతి చెందింది.ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చిగుళ్ళపల్లి శ్రీనివాస్ గుప్తా ఆ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం కుమారుడు ఆమె కుమారుడు బుద్ధుల శ్యామ్ కి చిగుళ్ళపల్లి శ్రీనివాస్ గుప్తా తన సొంత నిధులతో రూ.2వేలు నగదు,రూ.3 వేల నిత్యావసర సరుకులు ఇవ్వడం జరిగింది.అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ లాయక్ 25 కిలోల బియ్యం, మాజీ ఎంపీటీసీ కోదాస్ కుమార్ 25 కిలోల బియ్యం కార్యక్రమంలో దొంతి గ్రామ బిఆర్ఎస్ పార్టీ వారికి అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ సత్యనారాయణ,ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ కోదాస్ స్వామి, గంగం నరేందర్,ముత్యాలు,గుర్రం శ్రీకాంత్ రెడ్డి,కొత్త శ్రీనివాస్, బొడ్డు సుధాకర్,యూత్ ప్రెసిడెంట్ మంగలి రమేష్,మహమ్మద్ కైఫ్,ఉప్పరి శ్రీనివాస్,చిన్నగారి మల్లేష్,చాకలి దశరథ్,తుడుము రాములు,కోదాస్ రాజు,సోమగారి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## గురుపీఠంలో జరిగే విగ్రహ ప్రతిష్టాపనకు నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేత..



**శివంపేట,మే15 (సూర్యరేఖ)** శివంపేట్ మండలంలోని గూడూరులోని గురు పీఠం లో జరిగే విగ్రహ ప్రతిష్టాపనకు నర్సాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డికి వారి నివాసంలో శ్రీగురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ జిన్నారం శివకుమార్ గౌడ్,గౌరవ సభ్యులు రాజా రమణగౌడ్,సికిందలాపూర్ మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు.జూన్ 3,4,5వ తేదీలలో జరగబోయే శ్రీ దత్తాత్రేయ మహాస్వామి పంచాయతనం,శ్రీషిరిడి సాయిబాబా దేవాలయంలో ప్రాణ ప్రతిష్ట చేయబడే దివ్యమూర్తుల పూజా కార్యక్రమానికి రావలసిందిగా పీఠం ట్రస్ట్ తరఫున ఆహ్వాన పత్రికను అందజేశారు.ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆధ్యాత్మిక కార్యక్రమానికి తప్పకుండా హాజరవుతారని తెలిపారు.

# చిలుకా నగర్ లో వివిధ పార్టీల ఆధ్వర్యంలో తిరంగా యాత్ర






**ఉప్పల్,మే16 (సూర్యరేఖ)** ఇటీవల జమ్మూకాశ్మీర్ లోని పెహల్గాంలో జరిగిన పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదుల దాష్టీకానికి బదులుగా భారత ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో త్రివిధ దళాల శౌర్య పరాక్రమంతో ఆపరేషన్ సిందూర్' ద్వారా పాకిస్తాన్లోని ఉగ్రవాద శిబిరాలు,సైనిక, వైమానిక స్థావరాలను,భారీగా దెబ్బతీసి భారత్ ప్రపంచ దేశాలు నివ్వెరపోయే విధంగా పూర్తి ఆధిపత్యాన్ని చాటింది.త్రివిధ దళాల గౌరవార్థం, ప్రధాని నరేంద్ర మోదీ సమర్ధ నాయకత్వాన్ని గౌరవిస్తూ చిలుకానగర్ లోని వివిధ పార్టీల ఆధ్వర్యంలో తీరంగ ర్యాలీలో అన్ని పార్టీలనాయకులు కార్యకర్తలు పౌరులు యువకులు సుమారు 200 మంది వరకు పాల్గొని ర్యాలీని జయప్రదం చేశారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ...పెహల్గాం ఘటనలో దేశంలోని అనేక రాష్ట్రాల నుండి విహార యాత్రకు వెళ్లిన మన దేశ పౌరులను,వారి కుటుంబ సభ్యుల ముందుటే మతం పేరు అడిగి మరి మన ఆడపడుచుల నుదుటి సింధూరాన్ని చేర్పిసిన ఘటన భారతదేశ చరిత్రలో ఒక నల్లని మచ్చ అని తెలియచేశారు.అదే ఆడపడుచుల నుదుటి సింధూరాన్ని గౌరవ భారత ప్రధాని ఆపరేషన్ సింధూర్ అనే పేరుతో ఒక మిలిటరీ యాక్షన్ తీసుకొని పాకిస్తాన్లోని ఉగ్రవాద శిబిరాలను, సైనిక స్థావరాలను,వైమానిక స్థావరాలను వారి రాడారు వ్యవస్థని ధ్వంసం చేసి పాకిస్తాన్ కి ఒక గుణపాఠాన్ని నేర్పించిన ఘనత ఏదైతే ఉందో అది మన త్రివిధ దళాలకు దక్కుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దేవసాని బాల చందర్,జల్లి మోహన్, బూరుగుల రమేష్ పలుగుల యాదగిరి,గుడి మధుసూదన్ రెడ్డి డాక్టర్ అశోక్,జ్ఞానేశ్వర్ సంఘీ స్వామి యాదవ్ తెలంగాణ సంపత్,పాల్వంచ విఠల్ సకినాల ప్రసాద్,ఆకిటి బాల్రెడ్డి,ఓర్స్ శేఖర్,బోడ విద్యాసాగర్ శామీర్పేట చంద్రయ్య, రామరాజు యాదవ్,పుప్పాల వెంకటేష్ చాతరాసి సిద్ధ రాజు మాధవరెడ్డిగారి శ్రీనివాసరెడ్డి, రామచందర్,దర్గ కృష్ణ,జెర్రిపోతుల కిషన్, వాసు, సబ్బని సతీష్,పుర ప్రముఖులు,రాంచర్ల బలరాం, భవానందం నరేందర్ రెడ్డి,అడ్వకేట్ బాల్ మల్లేష్, సకినాల చందు,బెజగం శ్రీనివాస్ పాము రాజేష్, లక్ష్మణ్ యవజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# నిబద్ధత కలిగిన నాయకుని కోల్పోయిన ఉప్పల్ ప్రజానీకం







ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్,మే16(సూర్యరేఖ)**నిబద్ధత కలిగిన నాయకుడు తన సోదరుడు ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డిని కోల్పోవడం బాధాకరమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.శుక్రవారం ప్రశాంత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ లో చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దివంగత మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి సంతాప సభలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...తన సోదరుడు దివంగత నేత బండారి రాజిరెడ్డి ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని,ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని సూచించారు. ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువలేనివని ఆయన అన్నారు.తను కూడా తన సోదరుని బాటలో నడుస్తూ ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గం భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కంటెస్టెడ్ అభ్యర్థి క్యామ మల్లేష్ కురుమ,చిల్కానగర్ డివిజన్ లోనీ వివిధ కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వారి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, చిల్కానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు,వివిధ పార్టీల నాయకులు సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సభ్యులు,రాజి రెడ్డి అభిమానులు మహిళలు,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజాపాలనలో పేదోడి సొంతింటి కల సాకారం..



కైలాస్ శ్రీనివాస్ రావు.

**కామారెడ్డి,మే16 (సూర్యరేఖ)** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి భారత్ జోడో పాదయాత్రలో భాగంగా ఇళ్ల నిర్మాణం కోసం ఇచ్చిన మాట నెరవేర్చడం పట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ రావు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి గ్రామంలో అకాల వర్షాల వల్ల బిక్కనూరు లక్ష్మి,చిట్యాల రాజమణిల కూలిన ఇండ్లను అప్పటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చూసి చలించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చారన్నారు ఎన్నికల్లో భాగంగా పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి మాట నిలబెట్టుకుని,ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ చేతుల మీదుగా ఇండ్లకు భూమి పూజ చేయడం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట తప్పదని ప్రజాపాలనకు ఇదే నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకుని,పేద ప్రజల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ అని, పేదోడి సొంతింటి కల సాకారమవుతుందని నిరూపించారన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ,లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నర్సాపూర్ మాజీ శాసనసభ్యులు చిలుముల మదన్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేత..



**శివంపేట,మే15 (సూర్యరేఖ)** శివంపేట మండలంలోని గూడూరు గ్రామంలో గురు పీఠంలో జరిగే విగ్ర ప్రతిష్ట మహోత్సవానికి మాజీ శాసనసభ్యులు చిలుముల మదన్ రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం శ్రీగురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ తరపున ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్ద గౌని శివకుమార్ గౌడ్,సేవాసభ్యులు వజ్జ హనుమంత్ సాయి కిరణ్,న్యాయవాదులు రాజేందర్ రెడ్డి,లు జూన్ 5వ తారీఖున జరిగే శ్రీ దత్తాత్రేయ మహాస్వామి ,శ్రీషిరిడి సాయిబాబా దివ్యమూర్తుల ప్రాణప్రతిష్ట పూజా కార్యక్రమానికి రావలసిందిగా సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా మదన్ రెడ్డి మాట్లాడుతూ...ఎంతో సంకల్పంతో చేపట్టి,పూర్తిచేసిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి తప్పకుండా వస్తావని చెప్పారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోను బాధితుడికి అప్పగింత..



**నిజాంపేట,మే16(సూర్యరేఖ)** మండల కేంద్రంలో గత 3 నెలల క్రితం హైదరాబాద్ చెందిన ప్రశాంత్ తన మొబైల్ ఫోన్ ను పోగొట్టుకున్నాడు. అతను వెంటనే నిజాంపేట పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు చేసుకోగా సీఈఐఆర్ వెబ్సైట్ ద్వారా ట్రాప్ చేసి శుక్రవారం బాధితుడుకి తన ఫోన్ అందించడం జరిగిందని ఎస్ఐ రాజేష్,పేర్కొన్నారు.ఎవరైనా ఫోను పోగొట్టుకున్నట్లైతే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లయితే సీఈఐఆర్ సైట్ లో అప్లై చేసుకోవాలన్నారు.తద్వారా పోయిన ఫోనులో తిరిగి పొందవచ్చన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం..




**నిజాంపేట,మే16(సూర్యరేఖ)** మండల పరిధిలోని కాసింపూర్ గ్రామంలో అంతర్గత రోడ్లు బాగోలేనందున రూ.5 లక్షల వ్యయంతో శుక్రవారం గ్రామంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ...సిసి రోడ్డు నిర్మాణ పనులకు సహకరించిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,కు గ్రామస్తుల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ నాయకులు నీలం కనకరాజు,కుంటకనకరాజు, దావీద్ ప్రశాంత్ మధు రవి స్వామి,కొమురయ్య, బిక్షపతి,తదితరులు పాల్గొన్నారు.

## తాహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ఆర్డీవో రమాదేవి..



**నిజాంపేట,మే16(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం మెదక్ ఆర్డీవో రమాదేవి సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఈ అకాల వర్షాలకు రైతులు అప్రమత్తంగా ఉండాలని,కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వడ్ల తూకం వేసి రైస్ మిల్ లకు తరలించాలన్నారు.అలాగే జూన్ 2 నుండి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మ ఓకంగా ప్రారంభించబడుతున్న భూభారతిపై రెవెన్యూ అధికారులు గ్రామాలలోని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తాహసిల్దార్ రమ్యశ్రీ,ఆర్ ఐలు ప్రీతి,ఇమాద్, తాహసిల్దార్ సీనియర్ అసిస్టెంట్ రమేష్,స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ కురుమ భవనంకు భూమి పూజ చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకురుమ

పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం,కార్పొరేటర్లు రజిత పరమేశ్వర్ రెడ్డి,బన్నాల గీతా ప్రవీణ్

**ఉప్పల్,మే 16 (సూర్యరేఖ)** సుమారు 450 సంవత్సరాలు చరిత్ర కలిగిన ఉప్పల్ బీరప్పగడ్డ బీరప్ప దేవాలయం ఉప్పల్ కురుమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం బీరప్ప స్వామి దేవాలయం పక్కన స్థలంలో కురుమ భవనంకు ఆలేరు ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కురుమ,ప్రభుత్వ విప్ ముఖ్యఅతిథిగా హాజరై భూమి పూజ చేశారు.రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం కురుమ, క్యామ మల్లేశం కురుమ,ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి,చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్,తదితరులు భూమి పూజకు విశిష్ట అతిథులుగా హాజరై భూమి పూజలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కురుమ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ...బీదలకు చేయూతగా ఉప్పల్ కురుమ సంఘం గతంలో ఎన్నో కార్యక్రమాలు చేశారు.పేద కురుమలకు ఉచిత వివాహ పరిచయ వేదిక ద్వారా పెళ్లిళ్లు జపించడం జరిగిందన్నారు. యువకులకు ఉద్యోగమేల ద్వారా ఉద్యోగాలు ఇప్పించడం జరిగిందని,కురుమ బస్తిబాట ద్వారా ఎంతో మంది కురుమల సమస్యలు పరిష్కారం చేశామన్నారు.యువకులకు కంప్యూటర్ లో ఉచిత ఎఐ శిక్షణ తరగతులను ప్రారంభించామని తెలిపారు.కురుమల కులగణను గత 5 సంవత్సరాల క్రితం ప్రారంభించడం జరిగిందని తెలిపారు.అదే విధంగా నేటి తరంలో వివాహాలు జరుపుకొనుటకు ఫంక్షన్ హాల్ లో ఎక్కువ మొత్తం లో డబ్బులు చెల్లించే స్థోమత లేని నిరుపేద కులస్థులను దృష్టిలో ఉంచుకొని వారికోసం కురుమల సహాయ సహకారాలతో సుమారు 24000 చదరపు గజాలలో 3 ఫ్లోర్స్ గల అత్యాధునిక హంగులతో 500 మంది సామర్థ్యం గల కురుమ భవనం నిర్మిస్తున్నామని సంఘం నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గొరిగే రమేష్ కురుమ రాష్ట్ర కార్యదర్శి గొరిగే మల్లేష్ కురుమ,ఎన్ఐఎన్ డైరెక్టర్ ఆవుల లక్ష్మయ్య కురుమ,డిప్యూటీ కమిషనర్ బండారు హనుమంతు కురుమ డాక్టర్ ఆర్ వీరయ్య కురుమ,డాక్టర్ దయ్యాల శ్రీధర్ కురుమ,ఇంజనీర్ బుగ్గ పరంధామ కురుమ చిగుర్ల హమాలీ శ్రీనివాస్ కురుమ,గోపు సదానంద్ కురుమ,జోన్ అధ్యక్షులు రేవు కృష్ణయ్య కురుమ,జోన్ ఉపాధ్యక్షులు గొరిగే పెద్ద మల్లేష్ కురుమ,జోన్ ప్రధాన కార్యదర్శి చౌదర్పల్లి పర్వతాలు కురుమ బెల్లం గట్టయ్య కురుమ,ఉప్పల్ వెలుగుగుట్ట చైర్మన్ జన్ని రఘు కురుమ,ఉప్పల్ జోన్ కార్యదర్శి కొంౖద హనుమంతు కురుమ సోము జంగయ్య కురుమ,ఉప్పల్ కురుమ సంఘం అధ్యక్షులు చిందం వెంకటేష్ కురుమ కార్యనిర్వాహక అధ్యక్షులు బర్ల కృష్ణ కురుమ ఉపాధ్యక్షులు గొరిగె బాల మహేష్ కురుమ సలహాదారులు గొరిగె ఐలయ్య కురుమ, ప్రధాన కార్యదర్శి ఎర్ర శ్రీనివాస్ కురుమ,ప్రచార కార్యదర్శి కర్రె శ్రీనివాస్ కురుమ,సంయుక్త కార్యదర్శి గొరిగే దేవేందర్ కురుమ,కోశాధికారి శాగ పెంటయ్య కురుమ బండారి మంజుల కురుమ,సోమ బాలమణి కురుమ,బండ సురేష్ కురుమ,నర్రి మహేందర్ కురుమ,యువత అధ్యక్షులు ముత్యంగారి రాకేష్ కురుమ ముత్యం గారి లత కురుమ,మోటె నరసింహ కురుమ ప్రొఫెసర్ గవ్వల పోచయ్య కురుమ, అసిస్టెంట్ ప్రొఫెసర్ కంకల ఎలేందర్ కురుమ కొల్లు బాల్ రాజు కురుమ,ముత్యంగారి రవి కురుమ,గొరిగే మహేష్ కురుమ,బట్కిరి బీరప్ప కురుమ,యువత సలహాదారులు గొరిగే ఐలేష్ కురుమ,ముత్యంగారి రాజు కురుమ తదితరులు పాల్గొన్నారు.

# దివంగత మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తా




ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్,మే16 (సూర్యరేఖ)** తన సోదరుడు ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే దివంగత నేత బండారి రాజిరెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.శుక్రవారం ఉప్పల్ డివిజన్ పరిధిలోని లక్ష్మారెడ్డి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ లో ఏర్పాటు చేసిన దివంగత మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి సంతాప సభలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ. తన సోదరుడు దివంగత నేత బండారి రాజిరెడ్డి ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని,ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని సూచించారు. ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువలేనివి అని ఆయన అన్నారు.తను కూడా తన సోదరుని బాటలో నడుస్తూ ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుబ్బ నర్సింహా రెడ్డి, మేకల శివారెడ్డి,గోనె అర్జున్ రెడ్డి,సల్ల వీరారెడ్డి బీజేపీ నాయకులు ధర్మారెడ్డి, మేకల హనుమంత్ రెడ్డి,మేకల మధుసూదన్ రెడ్డి, గోనె ప్రభాకర్ రెడ్డి ముస్యం శ్రీను,నాగుల ప్రభాకర్, పిల్లి నాగరాజు జెట్ట కిషోర్, బాల కృష్ణ నిరంజన్ చారి సుక్క కిరణ్, రాంరెడ్డి, శేఖర్, చింతల నర్సింహా రెడ్డి భరత్ మహేందర్ రెడ్డి రాజేశ్వర్ రెడ్డి,సురెడ్డి శ్రీనివాస్ రెడ్డి,సురేష్ నేత,బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ మారోజు వీరన్న 26వ వర్ధంతి..

బీసీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండారి గంగాధర్.




**శివంపేట,మే16 (సూర్యరేఖ)** వందల సంవత్సరాలుగా పీడనకు గురైన తెలంగాణ విముక్తి,ప్రత్యేక తెలంగాణ సాధన కోసం తెలంగాణ మహాసభను ఏర్పాటు చేసి మలిదశ తెలంగాణ ఉద్యమాన్ని ప్రారభించడమే కాకుండా ఏక కాలంలో తెలంగాణలో బహుజన రాజ్య స్థాపన కోసం దేశంలోనే అత్యున్నత,ఆదర్శవంతమైన పోరాటం చేసిన కామ్రేడ్ మారోజు వీరన్నను ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం బూటకపు ఎన్కౌంటర్ లో కాల్చి చంపింది.మహాత్మా జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్,కాన్షీరామ్ చూపిన సిద్ధాంత మార్గములో సామాజిక న్యాయం,బహుజన రాజ్యం కోసం దేశంలోనే వినూత్నంగా ఉద్యమాన్ని ప్రారంభించిన మారోజు వీరన్న ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని బహుజన రాజ్య స్థాపనకు కృషి చేయాల్సిన అవసరముంది.జగదిరిగుట్టలో గ్లోబల్ మోడల్ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన వీరన్న 26వ వర్ధంతి పురస్కరించుకొని బహుజన రాజ్య స్థాపన కోసం బీసీ,ఎస్సీ,ఎస్టీ,సమాజం చేయి చేయి కలిపి రాజకీయంగా ముందుకు సాగాల్సిన అవసరముంది. సామాజిక న్యాయం,బహుజన రాజ్యం అనే నినాదంతో తెలంగాణలో ఉధృతంగా కొనసాగుతున్న ఉద్యమాన్ని వీరన్న స్ఫూర్తితో,వీరన్న సిద్ధాంతంతో మరింత శాస్త్రీయంగా ముందుకు తీసుకపోవాల్సిన అవసరముంది.ఆ అమరవీరునిని హిందూ బిసి మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్ ఆజాద్ పటేల్,జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్,రాష్ట్ర అధ్యక్షుడు పర్వతం సతీష్ కుమార్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు ఐనాపురం నారాయణ,రాష్ట్ర అంబేద్కర్ ఆజాతి అధ్యక్షులు కొంగరి నరహరి,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తుల రామ్ నర్సయ్య,రాష్ట్ర కార్యదర్శి చింతలగారి వెంకటస్వామి,హిందూ బిసి రాష్ట్ర ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గొల్లపల్లి నరసన్న,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లిబిల్లి కుమారస్వామి,బీసీ నాయకులు కుమ్మరి నాగరాజు తదితరులు పెద్దలు పాల్గొని ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.


## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించండి..



**నిజాంపేట,మే16(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కె.జ్ఞానమాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ప్రభుత్వ ఆదేశాల మేరకు బడిబాట కార్యక్రమం చేపట్టడం జరిగిందని ప్రభుత్వ పాఠశాలలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే విద్యార్థులకు మంచి విద్యాబోధన అందించడం జరుగుతుందన్నారు.విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలతో పాటు రెండు జతల యూనిఫామ్, ఉచిత మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని తెలిపారు.పదవ తరగతి ఫలితాలలో 100కు 100% ఉత్తీర్ణత సాధించడం జరిగిందని కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ పురస్కారాలు అందుకున్నామన్నారు.విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే తప్పకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులుకె శ్రీనివాస్ చారి మ.దేవయ్య,సిఆర్ పి రాజు,రోజా,వెంకటస్వామి,జూనియర్ అసిస్టెంట్ ప్రణయ్,తదితరులు పాల్గొన్నారు.

## దొంతి వేణుగోపాలస్వామి ఆలయం అభివృద్ధికి సహకరించాలని ఎండోమెంట్ కి వినతి..

ఆలయ ధర్మకర్తలు..




**శివంపేట,మే15 (సూర్యరేఖ)** శివంపేట మండల పరిధిలోని దొంతి వేణుగోపాలస్వామి ఆలయమును ఎండోమెంట్ అధికారులు పట్టించుకోక పోవడంతో ఆలయం అభివృద్ధికి నోచుకోవడం లేదని ఆలయ ధర్మకర్తలు తడిసిన అమరేందర్ రెడ్డి,సంజీవ్ రెడ్డి,శ్రవణ్ కుమార్ రెడ్డి,పవన్ కుమార్ రెడ్డి,లు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం వారు దొంతిలో విలేకరులతో మాట్లాడుతూ...తమ కుటుంబం 1984లో వేణుగోపాల స్వామి పేరు మీద 242 ఎకరల భూమిని చేశారని,అట్టి భూముల్లో కొందరు పంట సాగు చేసుకుంటూ ఆలయానికి 1993 నుంచి కౌలు ఇవ్వడం లేదని అన్నారు.ప్రస్తుతం ఎండోమెంట్ ఆధీనంలో ఉన్న ఆలయం కనీస సౌకర్యాలతో పాటు ఆలయ అభివృద్ధి జరగడంలేదని,తమ కుటుంబం నిర్మించిన ఆలయాన్ని ఎండోమెంట్ తమకు అప్పజెప్తే ఆలయ కార్య నిర్వణలు సక్రమంగా నిర్వహిస్తామని అన్నారు.ఈ విషయంను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

## ఉప్పల్ కురుమ భవన్ మెంబర్షిప్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కురుమ..



**ఉప్పల్,మే16 (సూర్యరేఖ)**ఉప్పల్ కురుంబ భవన్ మెంబర్షిప్ ను ప్రభుత్వ ఉప్పల్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శుక్రవారం నాంచానంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కురుమ కులస్తులందరూ ఐక్యంగా నిలిచి త్వరగా కురుమ భవన్ నిర్మాణం పూర్తయ్యేలా అందరూ సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.ప్రతి ఒక్క కురుమ తప్పనిసరిగా సభ్యత్వం తీసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు ఎగ్గే మల్లేశం, రాష్ట్ర హైకోర్టు జిపిఏ గొరిగే మల్లేష్,కురుమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# చివరి గింజ వరకు మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు

**ధాన్యం కొనుగోలు,రేషన్ కార్డుల జారీపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**కామారెడ్డి మే16(సూర్యరేఖ)** యాసంగి సీజన్ లో తెలంగాణ రైతులు పండించిన వరి ధాన్యం చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.శుక్రవారం హైదరాబాద్ నుంచి మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు,పౌర సరఫరాల శాఖ కమీషనర్ డి.ఎస్.చౌహాన్,లతో కలిసి ధాన్యం కొనుగోలుపై శుక్రవారం జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...రైతులు పండించిన ప్రతి గింజ మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని,మన దగ్గర రికార్డ్ స్థాయిలో 57 లక్షల ఎకరాలలో వరి పంట సాగు జరిగిందని, ప్రభుత్వం దాదాపు 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసిన 48 గంటల్లో రైతులకు ఖాతాలో డబ్బు జమ అవుతుందని అన్నారు.భారీ స్థాయిలో కొనుగోలు జరుగుతున్నప్పటికీ మీడియాలో సరిగ్గా కవర్ కావడం లేదని అన్నారు.పత్రికలలో వచ్చే నెగటీవ్ వార్తలపై స్పందించాలని,సమస్యలు ఏవైనా ఉంటే పరిష్కరించాలని అన్నారు.రాబోయే 15 రోజులలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీలు రవాణా వాహనాల కొరత రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని మంత్రి కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు.కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన గన్నీ బ్యాగ్ లు,టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టాలని అన్నారు.రైస్ మిల్లర్లతో కలెక్టర్,ఉన్నతాధికారులు చర్చించాలని,జిల్లాలలో అవసరమైతే ఇంటర్మీడియట్ గోదాములకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలని అన్నారు. అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. 2025, జనవరి 26 తర్వాత మన రాష్ట్రంలో నూతనంగా 1,57,467 రేషన్ కార్డులను పంపిణీ చేశామని,మీసేవ కేంద్రాలు, ప్రజాపాలన కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తుల విచారణ పూర్తి చేయాలని మంత్రి తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ధాన్యం పెండింగ్ లో ఉన్నదని,కొనుగోలు సజావుగా పూర్తి చేయాలని మిల్లర్ల వద్ద తరుగు తీయకుండా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు.రవాణా కాంట్రాక్టర్ లతో చర్చించి నిర్దేశించిన మేర వాహనాలు కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉంచాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... ధాన్యం కొనుగోలు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని,రైస్ మిల్లుల వద్ద తరుగు లేకుండా చూడాలని అన్నారు.గన్ని బ్యాగులు సమస్య రాకుండా చూసుకోవాలని రవాణా సమస్యలు ఏవైనా ఉంటే సంబంధిత రవాణా శాఖ అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లాలని మంత్రి తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణారావు మాట్లాడుతూ... ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని,ప్రభుత్వ నిబంధనల ప్రకారం కలెక్టర్లు ప్రణాళిక బద్ధంగా యాసంగి పంట కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని సీఎస్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రెగ్యులర్ గా కలెక్టర్లు తనిఖీ చేయాలని,క్షేత్ర స్థాయిలో ఎదురయ్యే చిన్న, చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు.ప్రతి రోజు జరుగుతున్న కొనుగోలు ప్రక్రియ పురోగతిపై మీడియాకు సమాచారం అందించాలని అన్నారు.జిల్లాలో ఎక్కడైనా కొనుగోలు ప్రక్రియలో ఇబ్బందులు వస్తే వెంటనే పరిష్కరించి ఆ సమాచారం కూడా రైతులకు మీడియా ద్వారా తెలియ జేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న పౌర సరఫరాల శాఖ కమీషనర్ డిఎస్ చౌహాన్ మాట్లాడుతూ. రాష్ట్రంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా 7 లక్షల 70 వేల 477 మంది రైతుల నుంచి 49 .53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 8 వేల 42 కోట్లు మద్దతు ధర క్రింద చెల్లించామని అన్నారు.గతం కంటే అధికంగా ఈ యాసంగి సీజన్ లో మనం ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు.మే 15 నాటికి 2022-23 రబీ సీజన్ లో 25.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, 2023-24 రబీ సీజన్ లో 32.93 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తే,2024-25 రబీలో 49.53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. ప్రతి రోజు అదనపు కలెక్టర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహిస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షిస్తున్నామని అన్నారు.మే నెలాఖరు నాటికి పకడ్బందిగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు.వార్తా పత్రికలు, సామాజిక మాధ్యమాల్లో వచ్చే అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని అన్నారు.ధాన్యం రవాణాకు వాహనాల ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్,ఆర్.టి.ఓ,పోలీస్ అధికారులు సమన్వయంతో ఖాళీగా ఉన్న లారీలను పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలుకు కేటాయించాలని అన్నారు.రైస్ మిల్లుల వద్ద ధాన్యం బస్తాల అన్‌లోడింగ్ ఆలస్యం కాకుండా చూడాలని,హమాలీల కొరత ఉండకుండా జాగ్రత్త పడాలని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు.రైస్ మిల్లర్లు తాలు,తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని బ్యాగులు ఉండాలని రైతులకు నేరుగా ఇవ్వవద్దని,మనం కొనుగోలు చేసిన ధాన్యంనింపేందుకు మాత్రమే వినియోగించాలని సూచించారు.గత ఆరు నెలల కాలంలో రేషన్ తీసుకోక పోవడం,ఇతర రాష్ట్రాలకు చెందిన డూప్లికేట్ బెనిఫిషరీ చనిపోయిన వారి పేర్లు ఉండటం వంటి వివిధ కారణాల వల్ల భారత ప్రభుత్వం నుంచి వచ్చిన సమాచారం ప్రకారం 96 వేల 240 రేషన్ కార్డుల పరిధిలోని లక్షా 62 వేల 777 మంది లబ్ధిదారులు అనుమానాస్పదంగా ఉన్నారని, జిల్లాల వారీగా సంబంధిత జాబితా అందించామని, వీటిపై విచారణ చేసి వివరాలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ...వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో త్రాగునీరు ఏర్పాటు,టార్పాలిన్ లను సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు.ఆకాల వర్షాల కారణంగా ప్రతి కొనుగోలు కేంద్రంలో టార్పాలిన్ లను రైతులకు ఇచ్చేందుకు సిద్ధంగ ఉంచు కోవాలని తెలిపారు. అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనలు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యం ను ట్యాబ్ ఎంట్రీ చేసి మిల్లులకు తరలించేవిధంగా ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు.వార్తా పత్రికలలో వచ్చే వ్యతిరేక వార్తలకు ఏరోజు కారోజు రిజాయిండర్ లను పంపించాలని తెలిపారు. రైతులకు ఎలాంటి కష్టం కలుగకుండా చూడాలని తెలిపారు.జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు,రైతుల సంఖ్య, చెల్లింపుల వివరాలను ఎప్పటికప్పుడు పత్రిక ప్రకటనలు జారీచేయాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవిన్యూ)వి.విక్టర్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు జిల్లా సహకార అధికారి రామ్ మోహన్,జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్,మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ మహేష్ కుమార్,డిపిఎం రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## నవభారత్ నిర్మాణంలో భాగంగా అక్షరాస్యత అభివృద్ధి కార్యక్రమం..



**శివంపేట,మే16 (సూర్యరేఖ)** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా 2022 నుండి 2027 వరకు ఉల్లాస్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుంది.యుఎల్ఎల్ఏఎస్ అనగా అండర్స్టాండింగ్ లైఫ్ లాంగ్ లర్నింగ్ ఫర్ సొసైటీ)పై మండల కేంద్రమైన శివంపేటలోని బిఏఓ సీసీ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సీఆర్పీఎస్ ఏపీఎం మండల విద్యాధికారి ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశం ఏర్పాట చేయడం జరిగింది.ఉల్లాస్ ముఖ్య ఉద్దేశం 15 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల మధ్య నిరక్షరాశులను గుర్తించి వారిని అక్షరాసులుగా తీర్చిదిద్దడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. దీనికి సంబంధించిన విధి విధానాలు విలేజ్ ఆర్గనైజింగ్ అసిస్టెంట్ వారికి తెలియజేయడం జరిగింది.గుర్తించిన నిరక్షరాశులను వెంటనే ఉల్లాస్ యాప్ లో అప్లోడ్ చేయవలసిందిగా ఎంఈఓ బుచ్చా నాయక్ తెలియజేశారు.

## రామయ్య చిన్న కుమారుడు రవికుమార్, రజిత వివాహం




**అందోల్,16మే(సూర్యరేఖ):**సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం సిరూర్ గ్రామం షాపురం షాపురం హనుమమ్మా రామయ్య చిన్న కుమారుడు రవి కుమార్ ముదిరాజ్,రజిత వివాహం ఎస్ఎస్ పంక్షన్ హాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. బంధుమిత్రులు అధికారులు అనధికారులు రాజకీయ నాయకులు,శ్రేయభిలాషులు,అభిమానులు ఆదివారం ఈ నెల 18 వ తేదీన ఉందని తరలిరావాలని కోరారు.

## నేటి తిరంగా ర్యాలీలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

**దేవర వంశీ**



**మెహిదీపట్నం,మే16(సూర్యరేఖ)** దేశ రక్షణ కోసం పోరాడుతున్న భారత సైనికులకు మద్దతుగా నిలిచేందుకు,వారి త్యాగాలకు అభినందనలు తెలిపేందుకు మే 17న ట్యాంక్‌బండ్‌పై నిర్వాహిస్తున్న తిరంగా ర్యాలీ విజయవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ సెంట్రల్ జోన్ నాంపల్లి నియోజకవర్గం గుడిమల్కాపూర్ డివిజన్ అద్యక్షులు దేవర వంశీ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో దేవర వంశీ మాట్లాడుతూ..పార్టీ,పార్టీ అనుబంధ మోర్చా నాయకులు,అన్ని వర్గాల ప్రజలు ర్యాలీలో పాల్గొనేలా చూడాలని దేవర వంశీ సూచించారు.

# జాతీయ డెంగ్యూ దినోత్సవం దోమల వ్యాప్తిని అరికడుదాం

## ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ సౌశీల్యరాణి.

**ఉప్పల్,మే16 (సూర్యరేఖ)** ప్రపంచ డెంగీ దినోత్సవం సందర్భంగా ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్. సౌశీల్యరాణి ఆధ్వర్యంలో డెంగ్యూ వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ డాక్టర్లు ఆరోగ్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ సౌసల్య రాణి మాట్లాడుతూ. విష జ్వరాల బారినపడిన రోగులు డెంగ్యూ పరీక్షలు తప్పనిసరిగా చేయించుకొని,ఏరియా వైద్యశాలలో వైద్యుల సేవలను పొందాలని సూచించారు.వ్యాధి నిర్మూలనకు పరిసరాలను పరిశుభ్రంగా




ఉంచాలని సూచించారు.దోమలు కుట్టకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్త ఉండాలని సూచించారు.



నీళ్లు నిలవకుండా చూడాలని,ప్రతి ఫ్రైడే డ్రైడేగా పాటించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మహేష్ గౌడ్ సూపర్వైజర్లు భోగ ప్రకాష్, పండరయ్య ప్రమీల ఆరోగ్య కార్యకర్తలు,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# నేడు మైలార్ దేవులపల్లి,హిమాయత్ సాగర్ లో విద్యుత్ సరఫరాలో అంతరాయం



**రాజేంద్రనగర్/బండ్లగూడ,మే16మే15 (సూర్యరేఖ)** మైలార్ దేవుపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని బండ్లగూడ విద్యుత్ ఫీడర్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం శనివారం మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అయేషాకాలనీ అలీనగర్ అహమ్మద్ నగర్,కింగ్స్ ఎవెన్యూ యూసఫ్ గుల్షన్ కాలనీ,జహంగీరాబాద్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు క్రిస్టల్ టౌన్,రెహమత్ కాలనీ,మైలార్ దేవుపల్లి విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 10 నుండి 11 గంటల వరకు మైలార్ దేవుపల్లి,ప్రగతి కాలనీ, బృందావన్ కాలనీ,సాయిబాబానగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు

**హిమాయత్ సాగర్ లో..**

హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో శనివారం ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు మిలిటరీ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన పిఅండ్ టీకాలనీ,ఏబిసిడి,స్పెషల్ బ్లాక్స్, మ్యాపుల్ టౌన్,విశ్వాస్ నగర్,ఉదయం 10 గంటల నుండి 10:30 వరకు హైదర్ షాకోట్ విద్యుత్ ఫీడర్ పరిధిలో వెంకటేశ్వర కాలనీ,డైమండ్ వ్యాలీ,ప్రశస్త నగర్,తిరుమల గార్డెన్,రాధా రియాక్టర్స్ ఫేస్ -2, పావని హార్మోని విల్లాస్,బచ్పన్ స్కూల్,పద్మశ్రీ హిల్స్ ప్రధాన రహదారి కొంత ప్రాంతం,కాళీ మందిర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు భవానికాలనీ,ఇండస్ వ్యాలీ, సంజయ్ గాంధీనగర్,బైరాగి గూడ,సుబ్రహ్మణ్య కాలనీ రంగారెడ్డి కాలనీ, దత్తాత్రేయ కాలనీ వాల్మీకి ఆశ్రమం శివపూరి గంధంగూడ మధ్యాహ్నం మూడు గంటల నుండి మూడున్నర వరకు స్నేహితహిల్స్ విద్యుత్ ఫీడర్ పరిధిలో స్నేహిత హిల్స్ -1,2, బ్రాడ్ వే హొటల్,స్టోరేజ్ అపార్ట్మెంట్స్,ఇండియన్ స్కూల్, రాయల్ ఓక్ ఫర్నిచర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ అమర్ సింగ్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

# ఉద్యోగి ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోగలం






ప్రపంచ రక్తపోటు దినోత్సవ అవగాహన సదస్సులో రోగ నిర్ధారణ పరీక్షలు..

ఏరియా జిఎం జి.దేవేందర్

**మందమర్రి,మే16(సూర్యరేఖ)** ప్రతి ఉద్యోగి ఆరోగ్యంగా ఉన్నప్పుడే సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోగలమని మందమర్రి ఏరియా జిఎం జి.దేవేందర్ అన్నారు.మే 17న ప్రపంచ రక్తపోటు దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో జిఎం జి.దేవేందర్ అధ్యక్షతన ప్రపంచ రక్తపోటు దినోత్సవ అవగాహన సదస్సుతో పాటు జిఎం కార్యాలయ ఉద్యోగులకు రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. మీ రక్తపోటును కచ్చితంగా కొలవండి,దానిని నియంత్రించండి.ఎక్కువకాలం జీవించండి అనే అంశంపై కేకే డిస్పెన్సరీ మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ నాగేశ్వరరావు ప్రతి ఉద్యోగికి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిఎం జి.దేవేందర్ మాట్లాడుతూ. రక్తపోటు అనేది రక్తనాళాల గోడల పైకి రక్తం వేగంగా ప్రవహిస్తూ ధమనులలో ఉండవలసిన దానికంటే ఎక్కువ ఒత్తిడి ఉండటాన్ని రక్తపోటు అంటారని అన్నారు.ఈ రక్తపోటు ఉన్న వారిలో తీవ్రమైన తలనొప్పి,అలసట,దృష్టి మసకబారటం చాతిలో నొప్పి,శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది గుండె కొట్టుకోవడంలో మార్పు లాంటివి ఉంటాయన్నారు. ధూమపానం మద్యపానం అధిక బరువు కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉండటం శారీరక శ్రమ లేకపోవడం,ఆహారంలో ఉప్పు ఎక్కువగా వాడటం వలన అధిక రక్తపోటు వచ్చే అవకాశం ఉందని అన్నారు.ఈ రక్తపోటు నివారణకు ప్రతిరోజు క్రమం తప్పకుండా వ్యాయామం శారీరక శ్రమ చేయాలని, ధూమపానం మద్యపానం పూర్తిగా మానివేయడం ఒత్తిడిని తగ్గించుకోవడం పొటాషియం ఎక్కువగా ఉండే ఆహారం అరటి పండ్లు బచ్చలి కూర, పుట్టగొడుగులు నారింజ మొదలగునవి తీసుకోవడం వలన సాధ్యమైనంత వరకు రక్తపోటును తగ్గించుకోవచ్చని అన్నారు.ప్రతి ఒక్క ఉద్యోగి ఆహార నియమాలు పాటిస్తూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని తద్వారా సింగరేణి సంస్థ నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం.విజయ ప్రసాద్, ఏఐటియుసి బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, సీ.ఎం.ఓ.ఏ.ఐ అధ్యక్షులు నరేష్,డివై పిఎం మైత్రేయ బంధు,కేకే డిస్పెన్సరీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నాగేశ్వరరావు,డివై పిఎం ఆసిఫ్,జిఎం కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ భవన నిర్మాణంను పూర్తి చేయాలి..

మణికొండ మున్సిపాలిటీ పార్టీ స్థానిక అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ



**మణికొండ,మే16(సూర్యరేఖ)** అంబేడ్కర్ భవన నిర్మాణం పూర్తి చేయాలని మణికొండ మున్సిపాలిటీ పార్టీ స్థానిక అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు.ప్రభుత్వ హయాంలో 2019 సంవత్సరంలో రూ.45 లక్షలు విడుదల చేయడం ప్రజా ప్రతినిధులందరూ పాల్గొన్న కార్యక్రమంలో అందుకు సంబంధించిన శిలాఫలకం నేటికీ రుజువుగా మిగిలిపోయిందన్నారు.ఆ నిధులు ఎటుమల్లేనో తెలియపరచమని,పుప్పాలగూడలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవన నిర్మాణం చేపట్టడం జరుగడం లేదని,గడచిన ఆరు నెలల్లో పలుమార్లు మణికొండ మున్సిపల్ కమిషనర్,స్పెషల్ ఆఫీసర్,సిడిఎంఎ,జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా కార్యరూపం దాల్చలేదని ఫిర్యాదు చేశారు.ఈ విషయంపై ఇప్పటివరకు ఏ ఒక్క అధికారి కూడా సానుకూలంగా స్పందించిన దాఖలాలు లేవన్నారు.దీన్ని బట్టి ప్రభుత్వ అధికారులకు ఎవరికీ కూడా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పట్ల గౌరవం ఉన్నట్టు కనిపించడం లేదనీ,ఈ రకమైన అవమానకర చర్యలను నిరసిస్తూ వచ్చే వారం మున్సిపల్ ఆఫీసులో బిఆర్ఎస్ పార్టీ తరపున పెద్దఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించిందన్నారు. కావున అధికారులు ఇక ఏమాత్రం తాత్సారం చేయకుండా సత్వరమే స్పందించి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భవన నిర్మాణం గురించి ఒక ప్రకటన చేయాలని వివరించారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగళ్ల ధనరాజ్,ప్రధాన కార్యదర్శి గుట్టమీది నరేందర్,మహిళా అధ్యక్షురాలు పట్లోళ్ల రూపారెడ్డి,జై భీమ్ అభిమానులు,బీఆర్ఎస్ పార్టీ స్థానిక సీనియర్ నాయకులు,కార్యకర్తలు,పార్టీ అభిమానులు తదితరులు డిమాండ్ చేశారు.

## బైండోవర్ నిబంధనలను ఉల్లంఘించిన యువకుడు

తహాశీల్దార్ ఎదుట హాజరు పరచిన పోలీసులు




**మందమర్రి,మే16(సూర్యరేఖ)** మందమర్రి పట్టణంలోని రామన్ కాలనీకి చెందిన పాత నేరస్తుడు ధనుకుంట్ల మునియప్ప బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించడంతో మండల తహాశీల్దార్ పనకంటి సతీష్ కుమార్ ఎదుట పోలీసులు హాజరుపరిచారు.ఈ సందర్భంగా పట్టణ ఎస్సై శివనీతి రాజశేఖర్ మాట్లాడుతూ..పాత నేరస్తుడు నిబంధనలు ఉల్లంఘించడంతో శుక్రవారం అదుపులోకి తీసుకొని నోటీసులు అందచేశామని తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ పలు నేరాల్లో పోలీసులకు చిక్కిన సదరు వ్యక్తి ఇకపై సత్ప్రవర్తనతో మెలుగుతానని గతంలో బాండ్ పేపర్ పై లిఖిత పూర్వకంగా హామీ ఇవ్వడంతో మండల తహాశీల్దార్ ముందు బైండోవర్ చేసి సొంత పూచికత్తుపై విడుదల చేశామని, అయినప్పటికి సదరు యువకుడు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ మరల నేరాలకు పాల్పడుతుండటంతో బైండోవర్ నిబంధనలు అతిక్రమించినందుకు గాను అదుపులోకి తీసుకుని తహాశీల్దార్ ఎదుట హాజరు పరిచి నోటీసులు జారీ చేయడం జరిగిందని,బైండోవర్ షరతుల మేరకు నోటీసు అందిన నాటి నుండి వారం రోజుల్లోగా రూ.2 లక్షల జరిమానా చెల్లించాలని (చెల్లించిన ష్యూరిటీతో కలిపి),లేనిపక్షంలో సదరు వ్యక్తికి ఆరు నెలల జైలు శిక్ష విధించడం జరుగుతుందని ఎస్సై తెలిపారు.

## తెలంగాణ ఆడబిడ్డల ఆత్మాభిమానం.. సుందరీమణుల పాదాల దగ్గర పెట్టిన రేవంత్ సర్కారు క్షమాపణలు చెప్పాలి..

గోల్కోండ జిల్లా ఉపాధ్యక్షురాలు బండారి రాధిక



**మెహిదీపట్నం,మే16 (సూర్యరేఖ)** రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి అవమానం కలిగించేలా వ్యవహరించిందని,ఆడబిడ్డల ఆత్మాభిమానాన్ని అందాల పోటీకి వచ్చిన సుందరీమణుల పాదాల దగ్గర తాకట్టు పెట్టడం ఇదేనా కాంగ్రెస్ చెప్పిన మార్పు,దీని కోసమేనా తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నదని భారతీయ జనతా పార్టీ గోల్కోండ జిల్లా ఉపాధ్యక్షురాలు బండారి రాధిక ఆగ్రహం వ్యక్తి చేశారు.ఈ సందర్భంగా గుడిమల్కాపూర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో బండారి రాధిక మాట్లాడుతూ...విదేశీ యువతుల పాదాల వద్ద తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవం తాకట్టు పెట్టడం,తెలంగాణ ఆత్మగౌరవానికి అవమానం కలిగించేలా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిందన్నారు.మిస్ వరల్డ్ పోటీల్లో భాగంగా 20 దేశాలకు చెందిన అందాల భామలు తెలంగాణ సంప్రదాయం ప్రకారం కట్టు, బొట్టుతో బుధవారం ములుగు జిల్లా రామప్ప దేవాలయ సందర్శనకు వెళ్లారు.వారు గుడిలోకి వెళ్లే ముందు కాళ్లు కడుక్కునేందుకు నిర్వాహకులు కుర్చీలు,ఇత్తడి తాంబాలాలను ఏర్పాటు చేశారు.తెలంగాణ ఆడబిడ్డలు వాళ్లకు ఇత్తడి చెంబుల్లో నీళ్లు అందించారు.ఓ సుందరీమణి కాళ్లు కడుక్కున్న తర్వాత తుడవాలంటూ టవల్‌ను ఎదురుగా ఉన్న వ్యక్తి ఆహంకారంతో మహిళకు ఇచ్చారని,అధి అతడి భార్య,చెల్లినో అయితే ఆపని చేయించేవాడా ఇదేం మర్యాద అని ప్రశ్నించారు.ఈ చర్య బానిస మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తున్నదన్నారు.సదారు వ్యక్తిని విధుల నుండి తొలగించి చర్యలు చేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పార్టీ అధినేత్రి సోనియాగాంధీ తెలంగాణ ఆడబిడ్డలకు క్షమాపణలు చెప్పాలని బండారి రాధిక డిమాండ్ చేసారు.

# కల్నల్ సోఫియా ఖురేషీపై వ్యాఖ్యలు తగవు

-ది సిటిజన్స్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి షేక్ ఆరిఫ్ మహమ్మద్





**రాజేంద్రనగర్,మే16(సూర్యరేఖ)** కల్నల్ సోఫియా ఖురేషీ భారత సైన్యంలో అత్యధిక స్థాయిలో సేవలందించి దేశం గర్వించదగ్గ సైనికాధికారిణి విమర్శించడం తగదని ది సిటిజన్స్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి షేక్ ఆరిఫ్ మహమ్మద్ అన్నారు.అలాంటి దేశభక్తురాలిని ఉగ్రవాదుల అక్కగా అభివర్ణించడం సిగ్గు చేటని తెలిపారు. మైనారిటీ సమాజాన్ని కావాలని కించపరిచే దురుద్దేశ్యంతో చేసిన చర్యగా భావించాలన్నారు. సహచర మిత్రులతో కలిసి ఈ దారుణ వ్యాఖ్యలను అత్యంత తీవ్రంగా ఖండిస్తూ కల్నల్ సోఫియా ఖురేషీ ఒక ఒంటరి మహిళ కాదని,ఆమె వెనుక ఉన్న లక్షలాది మైనారిటీ దేశభక్తులను లక్ష్యంగా చేసుకున్న కుట్రలో భాగంగా తలుస్తూ మతపరమైన అసహిష్ణుతతో దేశాన్ని చీల్చే ప్రయత్నం ఇదని, మైనారిటీలపై ముద్రలు వేయడమే కాదు రక్షణ బలగాల్లో దేశానికి సేవచేసే వారిని కూడా ఉగ్రవాదంతో పోల్చడం అనేది దేశద్రోహపు సంకేతమన్నారు. ఇది క్షమించలేని నిందని మండిపడ్డారు. దేశమంతటా మత సామరస్యాన్ని బలపర్చాల్సిన బాధ్యత ఉన్న మంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి నుంచే ఇటువంటి మాటలు రావడం అనేది అత్యంత విచారకరమన్నారు.ఇది భారత సైన్యాన్ని, దేశ సమైక్యతను,రాజ్యాంగ సమతావాదాన్ని కించపరచే చర్య అని హితవుపలికారు.ఇలాంటి వ్యాఖ్యలు చేసే వారు ఎవరైనా కావొచ్చు వారు శిక్షర్హులని,మతం పేరుతో చీలిపోకుండా,మేము దేశ ఐక్యతను బలంగా నిలబెడతామన్నారు. అధికారం కోసం కాదనీ,మమ్మల్ని ఎవరూ భయపెట్టలేరని అయినా మేము వెనుకడుగు వేయమని తెలియజేశారు.తాము సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని,ఇది ఇటువంటి ద్వేషపూరిత రాజకీయాలకు కళ్లెం వేసే చర్యగా భావిస్తున్నామన్నారు.ది సిటిజన్స్ కౌన్సిల్ తరపున మేము పునరుద్ఘాటిస్తున్నామని,దేశం మనందరిది. కల్నల్ సోఫియా ఖురేషీ మాదిరిగానే మైనారిటీ సమాజం దేశభక్తిలో ఎప్పుడూ ముందుంటుందని, కావున ఇలాంటి వ్యాఖ్యలను ఇక అసలు సహించమని హెచ్చరించారు.

# డెంగ్యూను అరికట్టాలి






**పరిసరాల పరిశుభ్రతతో డెంగ్యూ వ్యాధిని నివారించొచ్చు :**
**ప్రపంచ డెంగ్యూ దినోత్సవం అవగాహన ర్యాలీ..**
**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్,మే16(సూర్యరేఖ)** డెంగ్యూను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా శుక్రవారం రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ మైలార్ దేవ్ పల్లి ఎమ్మెల్యే నివాసం నుంచి శివాజీ చౌక్ వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...డెంగ్యూ జ్వరం దోమల ద్వారా వ్యాపించే వైరల్ వ్యాధి అని,దీని నివారణకు ప్రజల్లో అవగాహన పెంపొందించడం ముఖ్యమని తెలిపారు.ఇంటి పరిసరాల్లో నిల్వ నీరు లేకుండా చూసుకోవడం,పూల కుండీలు,పాత టైర్లు మొదలైన వాటిలో నీరు నిల్వ లేకుండా చూడాలని సూచించారు.ఫాగింగ్ మెషిన్లు,స్ప్రే యంత్రాల సహాయంతో దోమల నివారణ చేపట్టాలన్నారు. డెంగ్యూ లక్షణాలు జ్వరం తలనొప్పి,కీళ్ల నొప్పులు వాంతులు,దద్దుర్లు వంటివిగా ఉంటాయని వివరించారు.డెంగ్యూకు నిర్దిష్టమైన చికిత్స లేదు, కానీ లక్షణాలను తగ్గించేందుకు వైద్య సహాయం అవసరమని తెలిపారు. రాబోయే వర్షాకాలంలో మలేరియా డెంగ్యూ వంటి వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఇంటింటా దోమల నివారణకు దోమ తెరలు వాడాలని,ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ప్రతీ శుక్రవారం డ్రైడేగా పాటించాలని, ఇంటిలో వాడని పాత్రల్లో నీటి నిలువలు ఉండ కుండా చూడాలన్నారు. డెంగ్యూ సరైన సమయంలో రోగ నిర్ధారణ జరగకపోతే మరణాలకు దారితీస్తుందన్నారు. దోమలు పెరుగుదల అరికట్టే విధానం,డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర వాటిపై ఎమ్మెల్యేటి.ప్రకాష్ గౌడ్ వివరించారు. ప్రజల సహకారంతో మాత్రమే దోమలపై విజయవంతంగా పోరాడాలన్నారు. డెంగ్యూ వ్యాధిని వ్యాపింప చేసే దోమల పెరుగుదలను అరికట్టడానికి నిరంతరం జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.





## మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని దూషించడం బాధకరం..

బీజేఎంసీ బీఆర్ఎస్ అధ్యక్షులు రావులకోల్ల నాగరాజు

**రాజేంద్రనగర్,మే16(సూర్యరేఖ)** మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని మంత్రి సీతక్క దూషించడం బాధకరమని,ఆ వ్యాఖ్యలను ఖండిస్తున్నామని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావులకోల్ల నాగరాజ్ అన్నారు.సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న మాజీ మంత్రి,మచ్చలేని నాయకురాలు సబితా ఇంద్రారెడ్డి మీద మంత్రి సీతక్క చేసిన వివాదాస్పద వాఖ్యలను మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిపై చేసిన వ్యాఖ్యలపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు.మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డిపై మంత్రి సీతక్క చేసిన వాఖ్యలు వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు.సాక్షాత్తు ఇదివరకే ఓబులాపురం మైనింగ్ కేసులో సబితా ఇంద్రారెడ్డిని,ఈ విదంగా నిర్దోషిగా తీర్పు ఇచ్చారో అందరికీ తెలుసు కావున సీతక్క ఒకరి విమర్శలు చేసేటప్పుడు పూర్తి సమాచారంతో విమర్శలు చేయడం తగదన్నారు.తెలంగాణలో ఆడబిడ్డల ఆత్మగౌరవం ఎక్కడ ముఖ్యమంత్రి నిరంతరం ప్రజా ప్రభుత్వం,ఆడబిడ్డలకు ఆత్మ ప్రభుత్వమని చెప్పుకునే ముఖ్యమంత్రి ప్రపంచ సుందరీల ముందు నా ఆడబిడ్డలు వారి కాళ్లు కడిగించి తెలంగాణ ఆత్మగౌరవం తాకట్టు పెట్టారన్నారు.రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాడాల్సిన అవసరం ఉందని హెచ్చరించారు.



## బెల్లంపల్లి వన్ టౌన్ పరిధిలో సీసీ కెమెరాలు ప్రారంభించిన ఏసిపి వన్ టౌన్ ఎస్ హెచ్



**బెల్లంపల్లి,మే16(సూర్య రేఖ)** బెల్లంపల్లి ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని మూడు టెంపుల్స్ రెండు మసీదుల నందు మొత్తం 22 సీసీ కెమెరాలను బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ బెల్లంపల్లి 1 టౌన్ ఎస్ హెచ్ఓ దేవయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని నేరాల నియంత్రణలో విచారణలో సీసీ కెమెరాలు ముఖ్య పాత్ర పోషిస్తాయని కావున కీలకమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని సూచించారు.బెల్లంపల్లి 1 టౌన్ బెల్లంపల్లి ఎస్హెచ్ఓ దేవయ్య విజ్ఞప్తి మేరకు సీసీ కెమెరాలను అమర్చుకున్న వారిని పోలీసు వారు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసిపి,బెల్లంపల్లి 1 టౌన్ ఎస్ హెచ్ఓ బెల్లంపల్లి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంచముఖి ఆలయ రజతోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఏసీపీ



**మందమర్రి,మే16(సూర్య రేఖ)** మందమర్రి పట్టణంలోని పంచముఖి హనుమాన్ దేవాలయ 25 సంవత్సరాల వార్షికోత్సవాల సందర్భంగా ఈ నెల 17 నుండి 22 వ తారీకు వరకు ఆరు రోజులా పాటు జరిగే రజతోత్సవ మహోత్సవాలకు సంబంధించిన బందోబస్తు ఏర్పాట్లను బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ పరిశీలించారు.శుక్రవారం మిథిలా ప్రాంగణాన్ని సందర్శించిన ఆయన ఆలయ పూజారులతో కలిసి పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎలాంటి లోటు పాట్లకు తావు లేకుండా ఏర్పాట్లు చేశామని పూజారులు తెలుపగా,శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఏసీపీ రవి కుమార్ ఎస్సైకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై రాజశేఖర్,పూజారులు అనంతచార్యులు,కృష్ణకాంతాచార్యులు,నరసింహా చార్యులు శ్రీకాంతాచార్యులు ఆలయ కమిటీ సభ్యులు,నలువల సమ్మయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పూజారిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి..

జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు
శలాక రాజేశ్వర శర్మ డిమాండ్



**రామాయంపేట,మే16(సూర్యరేఖ)** బాసర ఆలయ ప్రధానార్చకులు బ్రహ్మశ్రీ సంజీవ్ పూజారిపై జరిగిన దాడిని మెదక్ జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు శలాక రాజేశ్వర శర్మ తీవ్రంగా ఖండించారు.ఈ దాడికి సంబందించిన పూర్వాపరాలు పరిశీలించి..పూర్తి సమాచారాన్ని తెలుసుకోని..అర్చకులపై దాడి చేసిన వారు ఎంతటి వారైనా సరే వారిని కఠినంగా శిక్షించాలని మెదక్ జిల్లా బ్రాహ్మణ సంఘ సమైక్య తరపున ఆయన డిమాండ్ చేశారు.

# పెద్దల చట్టం ధరణి, పేదల (చుట్టం) చట్టం భూభారతి

**రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**రాజన్న సిరిసిల్ల,మే16 (సూర్యరేఖ)** దేశానికి ఆదర్శంగా ప్రభుత్వ రూపొందించిన భూ భారతి చట్టం నిలుస్తుందని రాష్ట్ర రెవెన్యూ,హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.శుక్రవారం మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,రుద్రంగి మండలం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం 2025పై నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు దనసరి అనసూయ (సీతక్క) రవాణా,బీసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్,జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...గత ప్రభుత్వ పెద్దలు స్వార్ధ పూరితంగా నాలుగు గోడల మధ్య ఎవరి అభిప్రాయాలు తెలుసుకోకుండా ధరణి చట్టం తయారు చేసిందని అన్నారు.ప్రజా ప్రభుత్వం దేశంలోనే 18 రాష్ట్రాల్లోనే 20 చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించి వేల మంది ప్రజల అభిప్రాయాలు తెలుసుకొని వారి కోరిక మేరకు భూభారతి చట్టం తయారు చేశామని అన్నారు.రాష్ట్రంలోనే ప్రతి రైతుకు భరోసా భద్రత కల్పించాలని,ఎన్నో రాత్రులు శ్రమించి, మేధావులతో చర్చించి,ఒక్క రోజు ఆలస్యం జరిగిన పేదలకు మంచి జరగాలనే తపనతో భూ భారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందని తెలిపారు.భవిష్యత్తులో ఏ రాష్ట్రంలో రెవెన్యూ చట్టం తయారు చేయాలన్న ఆదర్శంగా ఉండే విధంగా భూ భారతి చట్టం ప్రజా ప్రభుత్వం తయారు చేసిందని, దేశానికి ఆదర్శంగా భూ భారతి చట్టం నిలుస్తుందని అన్నారు.గత ప్రభుత్వం ధరణి చట్టం తెచ్చి 3 సంవత్సరాలు గడిచిన రూల్స్ తీసుకుని రాలేదని, తమ ప్రభుత్వం భూభారతి చట్టం రూల్స్ ప్రవేశపెట్టిందని,ఈ నిబంధనల ప్రకారం సాధా బైనామా దరఖాస్తులు పరిష్కారం అవుతాయని అన్నారు.పెండింగ్ ఉన్న సాధా బైనామా చట్టం సమస్యలకు భూభారతి ద్వారా పరిష్కారం లభిస్తుందని అన్నారు.గత ప్రభుత్వం సాదా బైనమా దరఖాస్తులు స్వీకరించినప్పటికీ ధరణి చట్టంలో సాదా బైనమా గురించి అసలు పెట్టలేదని అన్నారు.భూసరి హద్దులతో పాటు భూమి కొలతలు పూర్తిగా వండే విధంగా రిజిస్ట్రేషన్ వ్యవస్థలో మార్పులు తీసుకొని వచ్చామని అన్నారు.కర్ణాటక రాష్ట్రం విధానాలను ఆలోసరిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా మండల కేంద్రాలలో 6వేల లైసెన్స్ ప్రైవేటు సర్వేయర్లను ఏర్పాటు చేసి శిక్షణ ఇచ్చి,మ్యాప్ పై సర్వే సంతకంతో కంప్యూటర్ లో అప్ లోడ్ చేస్తేనే రిజిస్ట్రేషన్ మ్యూటేషన్ జరిగేలా వ్యవస్థ ఏర్పాటు చేశామని అన్నారు.రాబోయే రోజులలో ప్రభుత్వం మరో వెయ్యి మంది సర్వేయర్లను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను,వీఆర్ఏ,వీఆర్ఓ వ్యవస్థను పూర్తిగా కుప్పకూల్చారని,ప్రజా ప్రభుత్వంలో గ్రామానికి ఒక రెవెన్యూ అధికారుల్ని నియమించి,అర్హులైన వారిని మళ్లీ తీసుకువచ్చి గ్రామాలలో ఎటువంటి భూసమస్య ఉన్న అక్కడే పరిష్కారం చూపిస్తామన్నారు.తమ భూములు ధరణి వల్ల ఇంకా తమ పేరిట నమోదు కాలేదని, అనేక మంది ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.ధరణి చట్టం వల్ల ప్రజలు అధికారుల వద్దకు వెళ్లాల్సి ఉండేదని,కానీ భూభారతి చట్టం వల్ల ప్రజల వద్దకే అధికారులు వారి వారి గ్రామాలకు వచ్చి ఒక్క రూపాయి తీసుకోకుండా భూ సమస్యలను పరిష్కరిస్తారని మంత్రి తెలిపారు.అసైన్డ్ భూములకు కూడా హక్కులు కల్పిస్తామని,పేదలకు భూములు పంచాలని ఆలోచన తమ ప్రజా ప్రభుత్వానిది అన్నారు. కోర్టులో లేని ప్రతి భూసమస్య పరిష్కరించడమే భూభారతి ముఖ్య ఉద్దేశం అన్నారు.ఎవరి పేరుతో ఎంత భూమి ఉందో అది వారికే చెందేలా చూస్తామన్నారు.సీఎం రేవంత్ రెడ్డి కలెక్టర్ సమావేశం నిర్వహించి భూభారతి చట్టం ద్వారా భూసమస్యలను పరిష్కరించాలని స్పష్టంగా చెప్పారని,మొదటగా నాలుగు మండలాల పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకున్నామని,జూన్ రెండు లోపు ఎంపిక చేసిన నాలుగు పైలెట్ గ్రామాల భూ సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు.అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మండలం ప్రతి రెవెన్యూ గ్రామానికి ఇదే పద్ధతిలో అధికారుల రైతులు వద్దకు వస్తారని,రైతుకు ఎటువంటి సమస్య లేకుండా పూర్తి భద్రత కల్పిస్తామన్నారు.సిసిఎల్ఏ స్థాయిలో న్యాయం జరగకపోతే ప్రజలు కొత్తగా ఏర్పడిన ట్రిబ్యునల్ సంప్రదించ వచ్చని,రాష్ట్ర వ్యాప్తంగా అవసరమైన ట్రిబ్యునల్ లను ఏర్పాటు చేస్తామని మంత్రి పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఆరోగ్యశ్రీ పరిధి రూ.10 లక్షల పెంపు,200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 గ్యాస్ సిలిండర్ సరఫరా 20 వేల కోట్లతో 25 లక్షల మంది రైతులకు 2 లక్షల రుణ మాఫీ,సన్న వడ్లకు క్వింటాళ్ల 500 రూపాయల బోనస్,రైతు భరోసా డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీల పెంపు,రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం సరఫరా వంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలను పేదల కోసం అమలు చేశామని అన్నారు.అర్హులందరికీ త్వరలోనే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు.రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తామని తెలిపారు. కార్పొరేట్ స్థాయిలో విద్యా అందించేందుకు సమీకృత గురుకులాలను నిర్మిస్తున్నామని,ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం శ్యామల చేసే సీతారామ ఎత్తిపోతల పథకాన్ని యుద్ధ ప్రాతిపదికగా పూర్తి చేస్తున్నామని అన్నారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ భూ సమస్యలపై రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగిన తమ చేతిలో లేదని, ఆనాడు పరిష్కరించ లేకపోయామని,ఏ సమస్య పరిష్కారం ఉన్న కోర్టుకు వెళ్లాలని కాలయాపన చేసేవారని,నేడు తమ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానం మేరకు భూభారతి చట్టం ప్రవేశపెట్టి భూసమస్యల పరిష్కారానికి ప్రయత్నిస్తున్నారని వెల్లడించారు. సిరిసిల్ల జిల్లాలో రుద్రంగి మండలం పైలట్ గా ఎంపిక చేసి రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నామని, తహసిల్దార్ అధికారి నేతృత్వంలో 3 బృందాలను ఏర్పాటు చేసి గ్రామాలలో ప్రజల దగ్గరి నుంచి భూ సమస్యలపై ఇప్పటి వరకు 1027 దరఖాస్తులు స్వీకరించామని అన్నారు.గతంలో ధరణి పోర్టల్ సమస్యల పరిష్కారం స్పెషల్ డ్రైవ్ లో సిరిసిల్ల జిల్లా రాష్ట్రంలో మొదటి రెండు స్థానాలు నిలిచిందని అదే విధంగా భూభారతి పోర్టల్ నందు కూడా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వివరించారు.రుద్రంగి మండల కేంద్రంలో 243 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు కూడా నేడు శంకుస్థాపన చేసుకుంటున్నామని అన్నారు. అనంతరం రుద్రంగి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భూభారతి హెల్ప్ డెస్క్ ను పరిశీలించి రైతులు నుండి స్వీకరిస్తున్న భూసమస్యల దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలువురు రైతులు తమ భూసమస్యలను పరిష్కరించాలని రెవెన్యూశాఖ మంత్రినీ కోరారు.రుద్రంగి గ్రామంలో మంజూరు చేసిన 243 ఇందిరమ్మ ఇండ్లకు గాను ఈ రోజు 30 ఇండ్లనిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్లు చెలుకల తిరుపతి రోండి రాజు, కచ్చకాయల ఎల్లయ్య పంద్ర నారాయణ,ఎం.వినోద్, ఎస్పీ మహేష్ బిగితే, వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, వేములవాడ ఇన్చార్జి ఆర్డీవో రాధాబాయి, అడిషనల్ ఎస్పీ చంద్రయ్య,సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి,ఆర్ అండ్ బీఈఈ వెంకట రమణయ్య,హౌసింగ్ పీడీ శంకర్,డీఆర్డీఓ శేషాద్రి, ఇందిరమ్మ ఇండ్ల మండల ప్రత్యేక అధికారి,కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్,తహసిల్దార్ శ్రీలత,ఎంపీడీఓ నటరాజ్,అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అసలు దొంగలు ఎవరు..?

**నరసింహుల గుట్ట వద్ద జెసిబి ట్రాక్టర్ లతో మట్టి తీత**

**అటవీ శాఖ అధికారులు కుమ్మక్కయ్యారంటూ మాజీ ఎంపీటీసీ ఆరోపణలు**



**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో,మే16(సూర్యరేఖ):** మంచిర్యాల జిల్లా కవ్వాల్ టైగర్ జోన్ కొత్తపేట ఏరియా 243 కంపార్ట్మెంట్ నరసింహుల గుట్ట వద్ద శుక్రవారం అటవీ శాఖకు సంబంధించిన భూమిలో నుండి కొంతమంది జెసిబి ట్రాక్టర్లను పెట్టి మట్టిని తోడి తీసుకెళ్తుంటే అటవీశాఖ అధికారులు ఎందుకు స్పందించడం లేదని ఇంధన పెల్లి అటవీశాఖ అధికారులపై జన్నారం మాజీ ఎంపీటీసీ (మంచిర్యాల జిల్లా ఫోరం అధ్యక్షుడు) రియాజుద్దీన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.రెండు జెసిబిలు దాదాపు పది ట్రాక్టర్లతో మట్టి తవ్వకాలు చేపడుతూ మట్టిని అమ్ముకుంటుంటే ఇందన్ పల్లి అటవీ శాఖ అధికారులు స్పందించకపోవడానికి కారణం ఏంటని?వెంటనే ఫారెస్ట్,రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ఈ విషయమై సూర్య రేఖ ప్రతినిధి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఇంధనపల్లి కారం శ్రీనివాస్,జన్నారం తాసిల్దార్ రాజ మనోహర్,మట్టి తీయడానికి కారకుడైన కామన్ పల్లికి చెందిన రాజేశ్వరరావు,ట్రాక్టర్ జెసిబి లను అద్దెకు పంపించిన ఇంధన్ పల్లికి చెందిన రవి గౌడ్ తో వివరణ కోరగా సమాధానం వారు ఇవ్వడం జరిగింది. కారం శ్రీనివాస్ రేంజ్ ఆఫీసర్ ఇంధనపల్లి ఆ సమస్య మా అటవీశాఖ పరిధిలోకి రాదని మా అటవీ శాఖ ఏర్పాటు చేసిన బార్డర్ కు వారు మట్టి తీతకు ఏర్పడిన ప్రదేశానికి దాదాపు50 ఫీట్ల మధ్య దూరం ఉందని సమాధానమిచ్చారు. ప్రణయ్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్: ఆ భూమి మా అటవీ శాఖ పరిధిలో రాదు అని సమాధానం ఇచ్చారు. రవి జెసిబి,ట్రాక్టర్ ఓనర్: కామన్ పెల్లికి చెందిన రాజేశ్వరరావు అనే వ్యక్తి జెసిబి ట్రాక్టర్లను అద్దెకు తీసుకువెళ్లినట్లు అతడు తహశీల్దార్,రేంజ్ ఆఫీసర్ల అనుమతి తీసుకున్నట్లు తెలిసిందని సమాధానం ఇచ్చారు.రాజేశ్వరరావు మట్టి తీయడానికి కారకుడు:ఆ భూమి అటవీశాఖది,కానీ రెవెన్యూ కు సంబంధించినది కాదు.అది మా సొంత పట్టా భూమి పట్ట నంబర్ 70, (9ఎకరాల 32 గుంటల భూమి ఉంది అవసరమైతే అధికారులు విచారణ చేపట్టిన నాకు ఎలాంటి అభ్యంతరం లేదు.పట్టా పాస్ బుక్ ఫోటో తహశీల్దార్ కు పంపించి ఫోన్ ద్వారా అనుమతి తీసుకున్నాను అని సమాధానం ఇచ్చారు.తహశీల్దార్ జన్నారం: మట్టి తవ్వకానికి పాల్పడుతున్నట్టు మాకు ఎవరు అనుమతి కోరలేదు.మేము ఎవరికీ అనుమతి ఇవ్వలేదు.ఆర్ఐను పంపించి విచారించి ఒకవేళ అది రెవెన్యూ భూమి మా పరిధిలోకి వచ్చినట్లయితే మట్టి తవ్వకానికి పాల్పడినటువంటి వ్యక్తిపై కేసు నమోదు చేసి అక్రమ మట్టి తవ్వకాలను ఉపయోగించిన వాహనాలను సీజ్ చేస్తామని సమాధానం ఇచ్చారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ భాను: తాసిల్దార్ నా దృష్టికి తీసుకువచ్చారు కానీ అనారోగ్య కారణంతో ఆస్పత్రిలో ఉండడం వలన ఇప్పుడు వెళ్లలేకపోయాను తదుపరి అక్కడికి వెళ్లి విచారణ చేపడతాను అని సమాధానమిచ్చారు.ఏది ఏమైనా అసలు ఆ భూపరిదీ ఎవరి పరిధిలోకి వస్తుంది ఎవరు దొంగలు అనేది అయోమయంగా ఉండడంతో ఉన్నత సంబంధిత అధికారులు విచారణ చేపట్టి సంబంధిత అధికారులపై మరియు అక్రమ మట్టి తవ్వకాలకు పాల్పడుతున్న వ్యక్తులపై చట్టరీత్యాచర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీటీసీ రియాజ్ కోరారు.

## రైస్ మిల్లును సందర్శించిన ఆర్డీవో రమాదేవి..



**రామాయంపేట,మే16 (సూర్యరేఖ)** రామాయంపేట మండలం ధర్మారం గ్రామంలో శుక్రవారం పిఎసిఎస్ కొనుగోలు కేంద్రాన్ని,మహాదేవ ఇండ్రస్ట్రీస్ రైస్ మిల్లును మెదక్ ఆర్డీవో రమాదేవి సందర్శించారు.ఈ సందర్భంగా ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ...రైతులు ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో పిఎసిఎస్ కేంద్రాలలో అధికారులు వేగవంతం చేయాలని తెలిపారు.ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే లారీలలో కాంట్రాక్టర్లు మిల్లులకు త్వరగా చేరవేయాలని పేర్కొన్నారు.అదేవిధంగా రైస్ మిల్లు యాజమానులు దాన్యం రైస్ మిల్లులకు వచ్చిన ఆరు గంటల లోపు అన్ లోడింగ్ చేసుకోవాలని తెలిపారు.మిల్లులలో ధాన్యాన్ని తడవ కుండా టార్పాన్లను కప్పి ధాన్యం నిల్వలను భద్రపరచాలని తెలిపారు. ధాన్యం నిల్వల రికార్డులను సక్రమంగా ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు.అకాల వర్షాల కారణంగా రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురి కావద్దని,కొనుగోలు కేంద్రాల్లో వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులు పండించిన వరి ధాన్యాన్ని చివరి గింజ వరకు తాము కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేస్తామని తెలియజేశారు.

## విజయవంతంగా ముగిసిన వేసవి శిక్షణా శిబిరం...




**రామాయంపేట,మే16(సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం ముగింపు సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ... విద్యాశాఖ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని వినియోగించుకున్న విద్యార్థులకు అభినందనలు తెలిపారు.విద్యార్థులు దైనందిన జీవితంలో పాటించాల్సిన నియమాల గురించి తెలియజేశారు. విద్యార్థులు చదువుతోపాటు వివిధ రకాల విషయాలలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.యోగ, చిత్రలేఖనం,క్రీడల వల్ల భవిష్యత్తులో కలిగే ఉపయోగాలను విద్యార్థులకు తెలిపారు.ఈ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించిన పిటిఇలు మల్లేశం,కవిత, యోగ శిక్షకులు భరత్, డ్రాయింగ్ టీచర్ యాదమ్మలను అభినందించారు.శిక్షణ శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు, నోట్ బుక్స్,స్నాక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు,ఎంఐఎస్ సంతోష్, ఉపాధ్యాయులు రాధిక,జయ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బీమా చెక్ అందజేత...


**కనీస డిపాజిట్ తోనే ఇన్సూరెన్స్ కల్పిస్తున్న గాయత్రి బ్యాంకు...**

**గాయత్రి బ్యాంక్ సేవలు అభినందనీయం...**

**కోరుట్ల ఇన్చార్జి తహసిల్దార్ ఎండి ఫారూఖ్**



కోరుట్ల : పట్టణంలోని గల గాయత్రి బ్యాంకులో శివరాత్రి సాగర్ కు గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతా కలదు శివరాత్రి సాగర్ ఇటీవల ప్రమాదవశాత్తు మరణించగా మృతుడికి గాయత్రి కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ యందు గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతా పై గల ప్రమాద బీమా సౌకర్యం ద్వారా అతని తల్లి శివరాత్రి లక్ష్మికి లక్ష రూపాయల చెక్కును కోరుట్ల ఇన్చార్జ్ తహసిల్దార్ ఎండి ఫారూఖ్ బ్రాంచ్ మేనేజర్ పి. రోహిత్ ల చేతుల మీదుగా గురువారం అందజేశారు. అనంతరం ఇంచార్జ్ తాహసిల్దార్ ఎండి. ఫారూఖ్ మాట్లాడుతూ ఖాతాదారులకు కనీస డిపాజిట్ తోనే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తూ పేద మధ్యతరగతి వినియోగదారులకు ప్రమాద బీమా కల్పిస్తూ వారికి అండగా ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు .ఏటీఎంలలో నగదు అన్నివేళలా అందుబాటులో ఉంచడం ద్వారా కోరుట్ల పట్టణ పరిసర ప్రాంత ప్రజలు నగదు అవసరాలను తీరుస్తుందని ఇప్పుడు బ్యాంకింగ్ కరస్పాండెంట్ లను నియమించి బ్యాంకింగ్ సేవలను అందించడం ద్వారా కోరుట్ల పరిసర గ్రామాల ప్రజలకు మరింత చేరువయ్యారన్నారు. అనంతరం బ్రాంచ్ మేనేజర్ పి రోహిత్ మాట్లాడుతూ తక్కువవడ్డీకే బంగారు ఆభరణాలపై గ్రామ కు అత్యధికంగా 5,700 రుణాలను అందిస్తున్నామని కోరుట్ల పట్టణ పరిసర గ్రామాలలో 22 బ్యాంకింగ్ కరస్పాండెంట్లను నియమించామని తద్వారా పెన్షనర్లు ఇతర ఖాతాదారులు ఇట్టి బ్యాంకింగ్ కరస్పాండెంట్ల వద్ద బ్యాంకు లావాదేవీలను నిర్వహించుకోవాలని తెలియజేశారు.. సేవింగ్ ఖాతాలు ప్రారంభించుటకు కావలసిన ఫోటో జిరాక్స్ బ్యాంకు అందే ఉచితంగా అందిస్తున్నామని కనీసం మూడు ఎకరాలు ఉన్నవారికి గరిష్టంగా 1 లక్ష 50 వేల రూపాయల వరకు వ్యవసాయ రుణాలను అందిస్తున్నామని ఇట్టి అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు..




## ఇండియన్ బాక్సాఫీస్‌ను షేక్ చేస్తున్న హాలీవుడ్ మూవీ

హాలీవుడ్ హర్రర్ ఫిల్మ్ ఫ్రాంచైజీ 'ఫైనల్ డెస్టినేషన్' నుంచి వచ్చిన తాజా చిత్రం 'బ్లడ్‌లైన్స్' ఇండియాలో విడుదలైన మొదటి రోజే భారీ వసూళ్లను రాబడుతుంది. మే 15న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం తొలిరోజు ఏకంగా రూ. 5.25 కోట్ల గ్రాస్ కలెక్షన్స్‌ను సాధించింది. దీంతో ఇండియాలో హాలీవుడ్ హర్రర్ సినిమాల్లో అత్యధిక ఓపెనింగ్ డే కలెక్షన్లు సాధించిన చిత్రాల్లో ఇది నాలుగో స్థానంలో నిలిచింది. ఈ లిస్టులో 'ది కాంజురింగ్' సిరీస్ సినిమాలు టాప్-3లో ఉన్నాయి. 'ది నన్' చిత్రం రూ. 10.80 కోట్లతో మొదటి స్థానంలో ఉండగా, 'ది కాంజురింగ్ 2' రూ. 7 కోట్లు, 'అన్నాబెల్లే: క్రియేషన్' రూ. 6 కోట్లతో ఆ తర్వాత స్థానాల్లో కొనసాగుతున్నాయి. ఇండియాలో 'ఫైనల్ డెస్టినేషన్' సిరీస్‌కు మంచి క్రేజ్ ఉన్నప్పటికీ, గత చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాయి. 2011లో విడుదలైన 'ఫైనల్ డెస్టినేషన్ 5' ఇండియాలో కేవలం రూ. 7.65 కోట్లు మాత్రమే వసూలు చేసింది. అయితే 'బ్లడ్‌లైన్స్' విడుదలైన రెండు రోజుల్లోనే ఈ ఫ్రాంచైజీలో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలవనుందని ట్రేడ్ అనలిస్టులు భావిస్తున్నారు. మొదటి రోజు నుంచే పాజిటివ్ రివ్యూలు రావడంతో ఈ సినిమా రాబోయే రోజుల్లో మరింత మంచి కలెక్షన్లు సాధిస్తుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అయితే మే 17న విడుదల కానున్న టామ్ క్రూజ్ నటించిన భారీ చిత్రం 'మిషన్: ఇంపాజిబుల్ %-% డెడ్ రెకనింగ్' నుంచి దీనికి గట్టి పోటీ ఎదురయ్యే అవకాశం ఉంది. ఈ చిత్రానికి ఆడమ్ స్టెయిన్ %ం% జాక్ లిపోవ్స్కీ సంయుక్తంగా దర్శకత్వం వహించగా.. బుసిక్ %ం% లోరి ఎవాన్స్ టేలర్ స్క్రీన్ ప్లే అందించారు. కైట్లిన్ శాంటా జువానా, టెయో బ్రియోన్స్, రిచర్డ్ హార్మన్, ఓవెన్ పాట్రిక్ జాయ్నర్, అన్నా లోరే ముఖ్య పాత్రల్లో నటించారు.

### హిట్ జోడీ మళ్లీ కలుస్తోంది..

## షారుఖ్ ఖాన్ 'కింగ్'లో రాణీ ముఖర్జీ



బాలీవుడ్ బాద్షా షారుఖ్ ఖాన్, అందాల నటి రాణీ ముఖర్జీ మరోసారి వెండితెరపై కలిసి సందడి చేయనున్నారు. పఠాన్ సినిమాతో షారుఖ్‌కి బ్లాక్ బస్టర్‌ను అందించిన దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ మరోసారి షారుఖ్‌తో కలిసి ఒక సినిమా చేయబోతున్న విషయం తెలిసిందే. కింగ్ అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ చిత్రం మే 20 నుంచి షూటింగ్ ప్రారంభించబోతున్నట్లు సమాచారం. అయితే ఈ ప్రాజెక్ట్‌లో షారుఖ్‌కి జోడిగా రాణీ ముఖర్జీ నటించబోతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే వీరిద్దరూ కలిసి 'కుచ్ కుచ్ హోతా హై', 'కభీ ఖుషీ కభీ గమ్', 'కభీ అల్విదా నా కెహనా ' వంటి బ్లాక్ బస్టర్ చిత్రాల్లో నటించి మెప్పించారు. వీరిద్దరూ మళ్లీ కలిసి నటిస్తుండటంతో అభిమానులు ఆనందంలో మునిగి తేలుతున్నారు. ఈ సినిమాలో రాణీ ముఖర్జీ షారుఖ్ ఖాన్ కుమార్తె సుహానా ఖాన్ తల్లి పాత్రను పోషించనున్నారు. ఈ పాత్ర సినిమా కథలో ఒక కీలకమైన మలుపు తిప్పుతుందని తెలుస్తోంది. 'కింగ్' సినిమాలో షారుఖ్ ఖాన్ ఒక కిల్లర్ పాత్రలో కనిపించనుండగా, ప్రముఖ నటుడు అభిషేక్ బచ్చన్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. వీరితో పాటు దీపికా పదుకొనే, అనిల్ కపూర్, జాకీ ష్రాఫ్, సుహానా ఖాన్, అర్షద్ వార్సీ, అభయ్ వర్మ వంటి భారీ తారాగణం కూడా ఈ చిత్రంలో భాగం కానున్నారు. ముంబైలో మే 20 నుంచి ప్రారంభమయ్యే మొదటి షెడ్యూల్ అనంతరం, యూరప్‌లో ఒక భారీ అంతర్జాతీయ షెడ్యూల్‌ను కూడా ప్లాన్ చేస్తున్నారు. 'కింగ్' చిత్రం 2026 అక్టోబర్ మరియు డిసెంబర్ మధ్య విడుదలయ్యే అవకాశం ఉంది. ఈ క్రేజీ కాంబినేషన్‌ను మళ్లీ చూడటానికి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.




## 'కన్నప్ప' కామిక్ మూడో ఎపిసోడ్ రిలీజ్!

మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కాబోతోన్న సంగతి తెలిసిందే. ముకేశ్ కుమార్‌సింగ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో ప్రీతి ముకుందన్ హీరోయిన్‌గా నటించగా, ప్రభాస్, మోహన్ లాల్, అక్షయ్ కుమార్, కాజల్ తదితరులు ఇతర కీలక పాత్రలు పోషించారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదలైన టీజర్‌లు, పాటలు పాజిటివ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. యూఎస్‌లో విష్ణు మంచు స్టార్ట్ చేసిన కన్నప్ప ప్రమోషనల్ టూర్‌లు అందరినీ ఆకట్టుకున్నాయి. ఇక కన్నప్ప కథను అందరికీ తెలియాలనే ఉద్దేశంతో కామిక్ బుక్స్ రూపంలోకి విష్ణు మంచు తీసుకు వచ్చిన సంగతి తెలిసిందే. కామిక్ సిరీస్‌లోని మొదటి రెండు ఎపిసోడ్‌లకు అఖండ స్పందన లభించింది. ఇక ఇప్పుడు మూడో అధ్యాయాన్ని విడుదల చేశారు. ఈ చివరి ఎపిసోడ్ తిన్నడు భావోద్వేగ, ఆధ్యాత్మిక పరివర్తనను సూచిస్తుంది. అతను ఒకప్పుడు దైవత్వం ఆలోచనను తిరస్కరిస్తాడు.. కానీ చివరికి శివుని భక్తుడిగా మారుతాడు. కన్నప్పగా మారడానికి అతని అద్భుతమైన ప్రయాణాన్ని ఈ మూడో అధ్యాయం వివరిస్తుంది. భక్తి, ప్రేమ, త్యాగం, విధితో నిండిన ఈ కథ అందరినీ ఆకట్టుకుంటుంది. ఏఐ ద్వారా క్రియేట్ చేసిన ఈ విజువల్స్, వీడియో అందరినీ అబ్బుర పరిచేలా ఉంది. ఇంతకు మించి అనేలా సినిమాలో విజువల్ ఎఫెక్ట్స్ ఉంటాయని టీం చెబుతోంది. విజువల్ ఎఫెక్ట్స్‌లో జాప్యం వల్లే ఈ మూవీని జూన్ 27కి వ్యూహాత్మకంగా మార్చారు.



## బిగ్ బాస్ తర్వాత ఓనో కంట్రోల్.. అలా మాట్లాడేలా చేశారు



'బిగ్ బాస్ తర్వాత నాకు చాలా మైనస్ అయింది. ప్లస్ కూడా అయింది. ముఖ్యంగా మైనస్ గురించి చెప్పుకొంటే.. ఆ టైంలో నాకు విపరీతంగా బలుపు పెరిగింది. ఓవర్ కాన్ఫిడెన్స్ ఎక్కువైపోయింది. అస్సలు కంట్రోల్ లో లేను. కొన్ని మాటలు నోరు జారాను. నా ఫ్రెండ్సే.. నన్ను అలా మాట్లాడేలా చేశారు. ఏందన్నా నువ్వు కానియ్ అనేవారు. అప్పట్లో నా ముందు ఎవరైనా మైక్ పెడితే నోటికొచ్చింది మాట్లాడేవాడిని. కప్పుది ఏముంది చేయించుకుందాం లాంటి అతి మాటలు మాట్లాడేవాడిని. దీనంతటికీ పక్క వాళ్ల ప్రభావమే కారణం' 'జీరోగా బిగ్ బాస్ షోకి వెళ్లాను. బయటకు వచ్చిన తర్వాత క్రేజ్ చూసేసరికి బలుపు పెరిగిపోయింది. కానీ నేను కావాలని నోరు జారలేదు. 'లక్కీ లక్ష్మణ్' ప్రీ రిలీజ్ ఈవెంట్ లో కూడా.. 'నా కొడకల్లారా ఇంటికి వచ్చి కొడతా' అని వార్నింగ్స్ ఇవ్వడం చేశా. ఇప్పుడు ఆ బలుపు మొత్తం తగ్గిపోయింది. సమయం రావాలంతే. అదే మొత్తం సెట్ చేస్తుంది. నాకు ఇప్పుడు టైమ్ వచ్చింది' 'చాలామంది బిగ్ బాస్ షోని తిట్టుకుంటారు కానీ.. అది నాకు చాలా నేర్పించింది. అక్కడ రియల్ గానే ఉన్నాను. బిగ్ బాస్ సీజన్ 4 బెస్ట్ అంటారు. గెలవాలనే తపన అక్కడ నేర్చుకున్నాను. ఇప్పుడు ఎలా ఉందో తెలియదు కానీ మా సీజన్ మాత్రం విలువలతో కూడిన సీజన్' అని సొహెల్ చెప్పుకొచ్చాడు. సొహెల్ మాటల బట్టి చూస్తే అతడు చెప్పింది అక్షరాలా నిజమేననిపిస్తుంది. ఎందుకంటే తొలి సీజన్ నుంచి ఇప్పటివరకు గెలిచిన ఎవరూ కూడా పెద్దగా గుర్తింపు తెచ్చుకోలేకపోయారు. పైపెచ్చు పూర్తిగా కనుమరుగైపోయారు కూడా. ఇకపై వచ్చే సీజన్లలో పాల్గొనే కంటెస్టెంట్స్ సొహెల్ మాటలు ఓసారి వింటే బెటర్ ఏమో?

## ప్రెగ్నెన్సీతో లావణ్య త్రిపాఠి.. మెగా హీరో కొత్త అవతారం చూశారా?

మెగా హీరో వరుణ్ తేజ్ ఇటీవలే అభిమానులకు గుడ్ న్యూస్ చెప్పారు. తాను త్వరలోనే తండ్రిగా ప్రమోట్ కాబోతున్నట్లు ప్రకటించారు. తన భార్య లావణ్య త్రిపాఠితో కలిసి ఈ శుభవార్తను ఫ్యాన్స్‌తో పంచుకున్నారు. ఇక తన భార్య ప్రస్తుతం ప్రెగ్నెన్సీ ధరించడంతో మెగా హీరో కొత్త అవతారం ఎత్తాడు. తన ముద్దుల సతీమణి కోసం చెఫ్‌గా మారిపోయారు. స్వయంగా తానే పిజ్జా తయారు చేసి తన భార్యకు సర్‌ప్రైజ్ ఇచ్చాడు మెగా హీరో. వరుణ్ తేజ్ పిజ్జా తయారు చేస్తోన్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కాగా.. 2023లో వీరిద్దరు ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. త్వరలోనే ఈ జంట మొదటి బిడ్డను తమ జీవితంలోకి ఆహ్వానించనున్నారు. 2017లో వరుణ్, లావణ్యల మధ్య ఏర్పడిన స్నేహం ప్రేమగా మారింది.వీరిద్దరు కలిసి 'మిస్టర్' అనే సినిమాలో తొలిసారి నటించారు. ఆ సమయంలోనే వీరికి పరిచయం ఏర్పడింది. చివరికీ వీరిద్దరి ప్రేమ సక్సెస్ కావడంతో కుటుంబ సభ్యుల ఏడడుగుల బంధంలోకి ?అడుగుపెట్టారు. వరుణ్, లావణ్యల పెళ్లి ఇటలీలో జరగగా.. హైదరాబాద్‌లో రిసెప్షన్ ఘనంగా జరిగింది. ఇక సినిమాల విషయానికొస్తే వరుణ్ తేజ్ ప్రస్తుతం మేర్లపాక గాంధీ డైరెక్షన్‌లో నటిస్తున్నారు. మెగా కోడలు లావణ్య త్రిపాఠి సైతం సతీ లీలావతి అనే సినిమాలో కనిపించనుంది. వరుణ్‌తేజ్‌తో పెళ్లి తర్వాత మెగా కోడలిగా లావణ్య త్రిపాఠి నటిస్తోన్న మొదటి చిత్రం కావడం విశేషం.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,